Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
సంపుటి :1 | సంచిక: 155 | హైదరాబాద్ | గురువారం | 15 -02 - 2024 | పేజీలు: 8 | రూ.4/-




## ఒక సీఎంను పట్టుకుని 'ఏం పీకనీకి పోయినవు' అని అంటరా?: సీఎం రేవంత్



**- మొన్నటి ఎన్నికల్లో బొక్క బోర్లా పడ్డా బిఆర్ఎస్ వాళ్లకు బుద్ధిరాలేదని ఫైర్**

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, రాష్ట్ర మంత్రిగా పనిచేసిన కెసిఆర్ ఒక ముఖ్యమంత్రిని పట్టుకుని 'ఏం పీకనీకి పోయినవ్' అనడం ఏం సంప్రదాయమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఓటాన్ బడ్జెట్ పై చర్చ సందర్భంగా బుధవారం సభలో ఆయన మాట్లాడారు. నల్గొండ సభలో మాజీ సీఎం, బిఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ వాడిన భాషపై అభ్యంతరం వ్యక్తం చేశారు. కాళేశ్వరం అవినీతి బయటపడితే జైలుకు వెళ్లాల్సి వస్తుందని కెసిఆర్ ను చంపుతరా అంటూ ప్రశ్నిస్తున్నారని చెప్పారు. కెసిఆర్ చచ్చిన పాము అని, చచ్చిన పామును చంపాల్సిన అవసరం ఎవరికి ఉందని అడిగారు. అసెంబ్లీ ఎన్నికల్లోనే ప్రజలు కేసీఆర్ అనే పామును చంపేశారని చెప్పారు.అసెంబ్లీ ఎన్నికల్లో బొక్క బోర్లా పడినా కూడా బిఆర్ఎస్ నేతలకు బుద్ధిరాలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కుంగిన మేడిగడ్డలో నీళ్లు నింపే పరిస్థితి ఉందా అని సభలో ప్రశ్నించారు. మేడిగడ్డలో నీళ్లు నింపి రైతులకు నీళ్లు ఇవ్వాలని బిఆర్ఎస్ నాయకులు అడుగుతున్నారని గుర్తుచేస్తూ.. మొన్నటి వరకు ఆ శాఖ బాధ్యతలు చూసిన మాజీ మంత్రులకే ఆ బాధ్యత అప్పగిస్తామని, ఎలా చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు. కాళేశ్వరంతో పాటు మేడిగడ్డ, ఇతర బ్యారేజీలపై, ఈ ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై చర్చకు రమ్మంటే కేసీఆర్ పారిపోయి ఫాంహౌస్ లో పడుకున్నాడని రేవంత్ రెడ్డి విమర్శించారు. ప్రతిపక్ష నాయకుడిగా సభకు హాజరు కావాల్సిన కేసీఆర్.. కాలు నొప్పి అని చెప్పి సభకు రాకుండా నల్గొండలో రాజకీయ సభకు హాజరయ్యారని మండిపడ్డారు. రాష్ట్రంలోని నీటి ప్రాజెక్టులపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులపై శ్వేతపత్రం పెడతామని వివరించారు.

## కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు..

# సభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్...



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడివేడీగా సాగుతున్నాయి. సభలో అధికార ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. సభలో అధికార పక్షం నేతలు వాడుతున్న భాషపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నేతలు.. నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశారు. వాకౌట్ చేసి నేరుగా మీడియా పాయింట్ వద్దకు వెళ్దామనుకున్న నేతలను పోలీసులు అడ్డుకున్నారు. సభ జరుగుతున్న సమయంలో మీడియా పాయింట్‌కు వెళ్లేందుకు అనుమతి లేదని చెప్పటంతో.. పోలీసులకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మధ్య వాగ్వాదం జరిగింది. ఇవేమి కొత్త నిబంధనలంటూ హరీశ్ రావు, కేటీఆర్ మండిపడ్డారు. దీంతో.. అక్కడే కూర్చొని ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు.మేడిగడ్డ, నల్గొండ సభలో జరిగిన విషయాలతో పాటు కృష్ణా, గోదావరి జలాలపై ప్రభుత్వం శ్వేతపత్రం పెడుతామంటోందని.. ఆ చర్చలో తాము తప్పకుండా పాల్గొంటామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. అయితే... సభలో సీఎం రేవంత్ రెడ్డి వాడే భాష పట్ల తాము తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు ఎన్ని విషయాలైన మాట్లాడొచ్చు.. కానీ బాధ్యతాయుతమైన పదవిలో ఉండి నిండుసభలో సహనం కోల్పోయి వాడరాని భాష మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలా మాట్లాడి పరువు తీసుకోవొద్దని రేవంత్ రెడ్డికి కడియం శ్రీహరి హితవు పలికారు. సభలో తన పేరును వాడుతూ.. రాజగోపాల్ చేసిన వ్యాఖ్యలను ఉపసహరించుకోవాలని డిమాండ్ చేశారు. అసలు కాంగ్రెస్ పార్టీని చిట్ చేసి నాశనం చేసిన చీడపురుగే రాజగోపాల్ రెడ్డి అని కడియం తీవ్ర ఆరోపణలు చేశారు. కడియం శ్రీహరిపై కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెంటనే రికార్డుల నుంచి తొలగించాలని కేటీఆర్ సైతం డిమాండ్ చేశారు.అయితే.. బీఆర్ఎస్ సభ్యులు అధికారం కోల్పోయినా.. ఇంకా అహంకార ధోరణితో ప్రవర్తిస్తున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. మంత్రి పొన్నం మాట్లాడుతుంటే కూర్చోమంటూ.. జన్మలో మంత్రి కాలేవని తనను కేటీఆర్ దబాయిస్తున్నారని ప్రస్తావించారు. ఉద్యమ కారుడు తాటికొండ రాజయ్యకు కడియం అన్యాయం చేశారంటూ ఆరోపించారు. డిప్యూటీ సీఎం పదవిని లాక్కున్నావంటూ మండిపడ్డారు. మంత్రి కావాలని.. ఎమ్మెల్సీ వదిలేసి.. ఎమ్మెల్యే సీటు కోసం రాజయ్యకు అన్యాయం చేశావంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. అధికారం పోయిన తర్వాత తమ పార్టీని చీల్చే కుట్ర చేస్తున్నారని కోమటిరెడ్డి ఆరోపించారు.మరోవైపు.. నల్గొండ సభలో కేసీఆర్ మాట్లాడిన భాషపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సభకు రాకుండా కేసీఆర్ పారిపోయారన్నారు. కాళేశ్వరం, గోదావరి జలాలపై చర్చకు తాము సిద్ధమని.. కేసీఆర్‌కు నిజాయితీ ఉంటే సభకు వచ్చి చర్చ చేయాలన్నారు. కేసీఆర్‌ను చంపాల్సిన అవసరం ఎవరికుందని ప్రశ్నించారు. కేసీఆర్ అనే పామును మొన్న అసెంబ్లీ ఎన్నికల్లోనే ప్రజలు చంపేశారని.. సచ్చిన పామును ఎవరైనా చంపుతారా అంటూ తీవ్ర విమర్శలు చేశారు రేవంత్ రెడ్డి. ముఖ్యమంత్రిని పట్టుకొని ఏం పీకడానికి వెళ్లాడు అని కేసీఆర్ అంటారా అని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్ ప్యాంటు లాగారని.. ఉన్న చొక్కా కూడా త్వరలోనే లాగేస్తారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. చెప్పుకునే దిక్కులేక బొక్కబోర్లా పడి కాళ్లు విరిగాయని చెప్తున్నారని వ్యాంగ్యాస్త్రాలు సంధించారు. కేసీఆర్ చేసిన అవినీతి బయటపడుతుందని.. సభకు రావట్లేదని, కేసీఆర్ జైలుకు వెళ్తారంటూ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి వాడిన భాషపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నేతలు.. సభ నుంచి వాకౌంట్ చేశారు.

## బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్ట్....



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం రాత్రి.. జన్వాడలో దాడికి గురైన దళితులను పరామర్శించేందుకు వెళ్తున్న క్రమంలో.. పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ప్రవీణ్ కుమార్ జన్వాడ వెళ్లకుండా అడ్డుకుని అరెస్ట్ చేయడంపై బీఎస్పీ కార్యకర్తలు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దాడి చేసిన అసలు నిందితులను అరెస్ట్ చేయకుండా.. మద్దతు తెలిపేందుకు వెళ్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అరెస్ట్ చేయడమేంటని బీఎస్పీ కార్యకర్తలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో.. కాసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.దళితులపై డాడి చేసి 18 గంటలు గడుస్తున్నా దుండగులను పట్టుకోకుండా.. బాధితులకు సంఘీభావం తెలిపేందుకు వెళ్తున్న తనను అరెస్ట్ చేయడం దుర్మార్గమని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. తెలంగాణలో దళితులకు రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ రాచరిక పాలనను అంతమొందించి అధికారం ఇస్తే.. రేవంత్ రెడ్డి సర్కార్ కూడా అలాగే వ్యవహరిస్తోందన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో సీఎం రేవంత్ రెడ్డి మిలాఖత్ అయ్యి దళితులపై దాడులు చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు.ఈ క్రమంలోనే.. ట్విట్టర్ ద్వారా కూడా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. "నిన్న రాత్రి జనవాడలో చర్చిపై, దళితులపై ఆరెస్సెస్ మూకలు జరిపిన దాడిలో ఇంతవరకు ఒక్క నిందితుడు కూడా అరెస్టు కాలేదు. భాదితులు ఇంకా హాస్పిటల్లోనే చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. రేవంత్ రెడ్డి.. ఇదేనా మీ గ్యారంటీల పాలన..? శాంతి భద్రతలకు గ్యారంటీ ఎక్కడుంది ఈ రాష్ట్రంలో..? హాస్టళ్లలో పిల్లల ప్రాణాలకు గ్యారంటీ లేదు..? మైనారిటీల బతుకు లకు గ్యారంటీ లేదు..? రాజ్యాంగం కల్పించిన మతపరమైన హక్కులకు గ్యారంటీ లేదు..? ఇందు కేనా తెలంగాణ ప్రజలు మిమ్ముల గద్దెనెక్కించింది..?" ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్ చేశారు.

## నన్ను సీఎం చేస్తే.. చేసి చూపిస్తా: హరీశ్‌రావు



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** కాళేశ్వరం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీరు మసిపూసి మారేడుకాయ చేసినట్లు ఉందని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. రెండు, మూడు సీట్లకోసం మాట్లాడుతున్నారని ఎద్దేవాచేశారు. మేడిగడ్డ ఘటనను తామూ ఖండిస్తున్నామని చెప్పారు. ఘటనపై చర్యలు తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేసి.. తనకు పదవి అప్పగిస్తే మేడిగడ్డ బ్యారేజ్ నుంచి నీటిని ఎత్తి పోసి చూపిస్తానని సవాల్ చేశారు.

## అవినీతి రహిత, సమ్మిళిత ప్రభుత్వాలు ఈనాటి అవసరం

**- నా మంత్రం 'కనీస ప్రభుత్వం, గరిష్ఠ పాలన' - కొన్నేళ్లుగా ప్రభుత్వంపై ప్రజల నమ్మకం పెరిగింది - ప్రపంచ ప్రభుత్వాల సమ్మిట్‌లో ప్రధాని మోడీ**

**- యుఎఇలో రెండవ రోజు పర్యటన**



**తెలంగాణ వీణ/దుబాయి :** అవినీతి రహిత, సమ్మిళిత ప్రభుత్వాలే ప్రపంచానికి ఇప్పుడు కావాలని ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ఉద్ఘాటించారు. 'కనీస ప్రభుత్వం, గరిష్ఠ పాలన' అన్నది ఇన్ని సంవత్సరాలుగా తన మంత్రం అని మోడీ వెల్లడించారు. యుఎఇలో తన రెండవ రోజు పర్యటనలో భాగంగా దుబాయిలో ప్రపంచ ప్రభుత్వాల శిఖరాగ్ర సదస్సులో మోడీ ప్రసంగిస్తూ, భారత్‌లో గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వంపై ప్రజల నమ్మకం పెరిగిందని తెలియజేశారు. 'భారతీయ ప్రభుత్వం ఉద్దేశం, నిబద్ధతను ప్రజలు విశ్వసిస్తున్నారు. ప్రజల సెంటిమెంట్లకు మేము ప్రాధాన్యం ఇచ్చినందునే ఇది సాధ్యమైంది' అని మోడీ చెప్పారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా,

వివరాలు 2లో

## దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహానీయుడు: పొన్నం



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** దేశ ఐక్యత కోసం ప్రాణ త్యాగం చేసిన మహానీయుడు రాజీవ్ గాంధీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు.దేశంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని హర్షం వ్యక్తం చేశారు. సూర్యచంద్రులు ఉన్నంతకాలం రాజీవ్ గాంధీ కీర్తి ఉంటుందని కొనియాడారు.

## అసెంబ్లీలో ఇరిగేషన్ పై శ్వేతపత్రం విడుదల చేయనున్న ప్రభుత్వం!




**తెలంగాణ వీణ/హైదరాబాద్:** నేడు అసెంబ్లీలో ఐదో రోజు సమావేశాలు జరగనున్నాయి. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పై చర్చ జరగనుంది. చర్చలో భాగంగా సభ్యుల ప్రశ్నలకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇవ్వనున్నారు. ద్రవ్య వినిమయ బిల్లుకు సభ ఆమోదం తెలిపే అవకాశం ఉంది. ఇరిగేషన్ పై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. మేడిగడ్డపై విజిలెన్స్ రిపోర్ట్, కాగ్ రిపోర్ట్ ను సభలో ప్రవేశపెట్టనుంది.గత ప్రభుత్వం ప్రాజెక్టుల్లో వైఫల్యాలు, గణాంకాలు, వివరాలు, ఆధారాలతో సహా ఇప్పటికే ప్రజల ముందుంచిన రేవంత్ ప్రభుత్వం.. మరో కీలకమైన దిశగా అడుగు వేసింది. సాగునీటి రంగంలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవకతవకలు, అవినీతిపై సమగ్ర వివరాలతో శ్వేతపత్రాన్ని అసెంబ్లీ వేదికగా విడుదల చేసేందుకు రెడీ అయింది. మేడిగడ్డ డ్యామేజీని వివరించడానికి నిన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రత్యేక టూర్ నిర్వహించిన ప్రభుత్వం..ఈరోజు బడ్జెట్ సెషన్‌లో ఇరిగేషన్ వైట్ పేపర్ పేరుతో మరికొన్ని వివరాలను బుక్‌లెట్ రూపంలో టేబుల్ చేసేలా షెడ్యూల్ ఖరారు చేసింది.ఇప్పటికే ఆర్థిక, విద్యుత్ రంగాలపై ప్రభుత్వం శ్వేత పత్రాలను విడుదల చేసింది. లేటెస్ట్‌గా ఇరిగేషన్ విషయం లోనూ వైట్ పేపర్ రిలీజ్ చేసేందుకు రెడీ అయింది. మంత్రి ఉత్తమ్ అన్ని అంశాలను వివరించడంతో పాటు సభ్యుల అభిప్రాయాలను తెలుసుకునేలా చర్చకు అవకాశం ఇవ్వనున్నారు.

## తెలంగాణ అసెంబ్లీలో కడియం, శ్రీధర్ బాబు వాగ్వాదం....

- కోరం లేకుండా సభను పెట్టడం సరికాదన్న హరీశ్, కడియం
- కోరంకు సరిపడా సభ్యులు ఉన్నారన్న శ్రీధర్ బాబు



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా కొనసాగుతున్నాయి. ఓటాన్ అకౌంట్ పై చర్చ జరుగుతోంది. అయితే, ఉదయం సభ ప్రారంభమైన తర్వాత సభలో కోరం లేదంటూ బిఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. కోరం లేకుండా సభను పెట్టడం సరికాదని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, హరీశ్ రావు కడియం శ్రీహరి అన్నారు. అయితే, పది శాతం మంది సభ్యులు ఉంటే కోరం సరిపోతుందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. అన్నీ తెలిసినా హరీశ్ రావు బుల్డోజ్ చేస్తున్నారని విమర్శించారు. తమ పార్టీ తరపున సరైన సంఖ్యలో సభ్యులు ఉన్నారని చెప్పారు.మరోవైపు బిఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని మాట్లాడుతూ సభ నిర్వహణకు తాము సహకరిస్తున్నామని తెలిపారు. అధికార పార్టీ సభ్యులను తాము అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ బడ్జెట్ పై చర్చ జరుగుతుంటే సీఎం, డిప్యూటీ సీఎం సభలో లేరని విమర్శించారు. కాళేశ్వరం విషయంలో గోరంతను కొండంత చేయొద్దని చెప్పారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయొద్దని అన్నారు. కాళేశ్వరం ద్వారా అనేక రిజర్వాయర్లు వచ్చాయని నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచు కున్నామని చెప్పారు.డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని చెప్పారని ఇంకా ఎప్పుడు చేస్తారని కడియం శ్రీహరి ప్రశ్నిం చారు. కాంగ్రెస్ హామీలకు ఏడాదికి రూ. 1.36 లక్షల కోట్లు అవసరమని చెప్పారు. ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేస్తామని బడ్జెట్ లో చెప్పారని 119 నియోజ కవర్గంలో 4.16 లక్షల ఇళ్లకు రూ. 24 వేల కోట్లు అవసరమని కానీ, బడ్జెట్ లో కేవలం రూ. 7 వేల కోట్లే కేటాయించారని విమర్శించారు.

## అవినీతి రహిత, సమ్మిళిత ప్రభుత్వాలు ఈనాటి అవసరం

(మొదటి పేజీ తరువాయి)

దేశ ప్రధానిగా తాను 23 సంవత్సరాలు ప్రభుత్వంలో, 'కనీస ప్రభుత్వం, గరిష్ఠ పాలన' అనే తన సిద్ధాంతంలో గడిపానని మోడీ తెలియజేశారు. మహిళల నేతృత్వంలో అబివృద్ధి, భారతీయ మహిళల ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిస్థితుల పటిష్ఠతపై తన ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందని ప్రధాని తెలిపారు. సామాజిక, ఆర్థిక సమ్మిళితం అన్నది తన ప్రభుత్వ ప్రాధాన్య అంశమని, 50 కోట్ల మందికి పైగా ప్రజలు బ్యాంకింగ్ వ్యవస్థకు అనుసంధానం అయ్యారని మోడీ చెప్పారు.ప్రతి ఒక్కరినీ వెంట తీసుకువెళ్లే, పరిశుద్ధమైన, అవినీతికి తావులేని సమ్మిళిత ప్రభుత్వాలు ప్రపంచానికి ఇప్పుడు అవసరమని ఆయన ఉద్ఘాటించారు. 'ప్రపంచం ఒక వైపు ఆధునికత దిశగా పురోగమిస్తోంది. మరొక వైపు గత శతాబ్దాల సవాళ్లు ముమ్మరం అవుతున్నాయి' అని ఆయన చెప్పారు.

# పదేళ్లు నేనే సీఎంగా ఉంటా, ఏం పీక్కుంటావో పీక్కో: రేవంత్ రెడ్డి....

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణలో రాజకీయం హాట్ హాట్‌గా నడుస్తోంది. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ముఖ్యంగా.. కేసీఆర్ మీద రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలతో విరుచుకుపడుతున్నారు. అటు అసెంబ్లీలో తీవ్ర విమర్శలు చేయటంతో బీఆర్ఎస్ నేతలు వాకౌట్ చేసిన విషయం తెలిసిందే. కాగా.. ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన పోలీస్ కానిస్టేబుళ్ల నియామక ప్రతాల పంపిణీ కార్యక్రమంలో కూడా సీఎం రేవంత్ రెడ్డి.. తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ టార్గెట్‌గా ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాబోయే పదేళ్లు తాను సీఎం పదవిలోనే ఉంటానని.. వీలైతే ఒక్క వెంట్రుకైన పీక్కొమ్మను చూస్తా అంటూ కేసీఆర్‌కు సవాల్ విసిరారు రేవంత్ రెడ్డి. వచ్చే పదేళ్లే కాదు.. అందరి ఆశీర్వాదం ఉంటే మరో పదేళ్లు కూడా ఇందిరమ్మ రాజ్యమే ఉంటుందని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని యువతకు తీవ్ర అన్యాయం జరిగిందని.. ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుదోగ్యులను ఇబ్బంది పెట్టిందని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వరాష్ట్రం వస్తే.. బాధలు తీరుతాయని నిరుద్యోగులు ఆశించారని.. కానీ ఉద్యోగాలు భర్తీ చేయకుండా యువతను మోసం చేసిందని ఆరోపించారు. తమది ప్రజా ప్రభుత్వమని.. యువత ఎలాంటి ఆందోళన పడొద్దని ధైర్యం చెప్పారు. ఎన్నికల సందర్భంగా చెప్పినట్లుగానే ఉద్యోగ నియామకాలు చేపడుతున్నామన్నారు రేవంత్ రెడ్డి. గత ప్రభుత్వం వేసిన చిక్కుముళ్లను ఒక్కొక్కటిగా విప్పుకుంటూ.. ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. టీఎస్పీఎస్సీ బోర్డును పూర్తిగా ప్రక్షాళన చేశామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.తన కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు లేకపోతే కేసీఆర్ 100 రోజులు కూడా






ఆగలేదని.. వెంటనే వాళ్లందరికీ ఉద్యోగాలు ఇచ్చాడని రేవంత్ రెడ్డి విమర్శించారు. మరి తెలంగాణ యువత ఏం అన్యాయం చేసిందని ఉద్యోగాలు ఇవ్వలేదని ప్రశ్నించారు. అందుకే.. కల్వకుంట్ల కుటుంబాన్ని ప్రజలు తిరస్కరించారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ డ్రామాలన్నీ తెలంగాణ ప్రజలు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. కేసీఆర్‌ను బయట తిరిగితే ఊరుకోరని.. తమను మోసం చేసినందుకు కొత్తగా ఎంపికైన ఈ పోలీసులే కేసీఆర్‌ను తీసుకెళ్లి లాకప్‌లో వేస్తారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.మరోవైపు.. నిన్న నల్గొండ సభలో పాలిచ్చే బర్రెను అమ్మేసి దున్నపోతును తెచ్చుకున్నారని కేసీఆర్ అన్న మాటను రేవంత్ రెడ్డి ప్రస్తావిస్తూ.. దానికి కౌంటర్ ఇచ్చారు. తనకు అసెంబ్లీలో ఓ అటెండర్ ఎదురొచ్చి.. సభలో ఒక మాట చెప్పమని చెప్పినట్టుగా తెలిపారు. ఇన్నాళ్లు అధికారంలో ఉన్న కంచర గాడిదను ఇంటికి పంపించి.. రేసు గుర్రాన్ని తెచ్చుకన్నామని.. అది ఏ రేసులోకి వెళ్లినా ఆ గుర్రానిదే గెలుపని.. ఆ కంచర గాడిదకు జన్మలో అధికారం రాదని.. చెప్పమన్నట్టుగా తెలిపారు రేవంత్ రెడ్డి. చంపితే చంపండని కేసీఆర్ అన్న విషయాన్ని కూడా ప్రస్తావించిన రేవంత్ రెడ్డి.. చచ్చిన పామును ఎవరైనా చంపుతారా అంటూ ఎద్దేవా చేశారు రేవంత్ రెడ్డి.

# రాజీవ్ విగ్రహ శంకుస్థాపన కార్యక్రమంలో సిఎం..

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** సచివాలయం సమీపంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఒక పక్క అంబేద్కర్, మరోపక్క ఇందిరాగాంధీ, పివి నరసింహారావు, జైపాల్ రెడ్డితో పాటు ఎంతో మంది త్యాగమూర్తుల విగ్రహాలు ట్యాంక్ బండ్ పరిసరాల్లో ఉన్నాయని అన్నారు. ఇక్కడ రాజీవ్ గాంధీ విగ్రహం లేని లోటు స్పష్టంగా కనిపించిందని, ఆ లోటును భర్తీ చేస్తున్నామని చెప్పారు. టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పు తెచ్చిన మహా నేత రాజీవ్ గాంధీ అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కొనియాడారు. దేశ సమగ్రత కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని అన్నారు.ఆయన విగ్రహం కేవలం జయంతి, వర్ధంతులకు దండలు వేసి దండాలు పెట్టడానికి కాదని, మహానుభావుల విగ్రహాలు చూసినపుడు వారి స్ఫూర్తితో ముందుకెళ్లాలన్న భావన మనకు కలగాలని ఆయనన్నారు. ఇది చరిత్రలో నిలిచిపోయే సందర్భమని, సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం ఉన్నన్ని రోజులు ఈ సందర్భం గుర్తుంటుందని రేవంత్ రెడ్డి అన్నారు. అందరికీ ఆదర్శంగా ఉండే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని





ఇక్కడ ఏర్పాటు చేసుకోబోతున్నామని చెప్పారు. విగ్రహావిష్కరణకు సోనియాగాంధీని ఆహ్వానించనున్నట్లు ఆయన తెలిపారు. బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సూర్య చంద్రులు ఉన్నంత వరకు రాజీవ్ గాంధీ కీర్తి ఉంటుందన్నారు. దేశంలో ఎన్నో సంస్కరణలు తెచ్చారని, 18 ఏళ్ళ యువతకు ఓటు హక్కు క ల్పించారని తెలిపారు. మనం వినియోగిస్తున్న సాంకేతికాభివృద్ధి ఆయన వల్లే సాధ్యమయ్యిందని అన్నారు. విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్న మహానుభావుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ప్రజలంతా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని చూడాలనుకుంటున్నారన్నారు. దేశ ఐక్యత కోసం ప్రాణాలకు తెగించి దేహం ముక్కలవుతున్నా దేశం కోసం ప్రాణాలర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంఎల్ఎలు, కాంగ్రెస్ నేతలు వి.హనుమంతరావు, షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మహా కుంభమేళాకు వేళాయె.. వైభవంగా మండమెలిగే ఉత్సవం

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ఆదివాసీల మహాకుంభమేళాకు వేళ అయింది. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర ప్రారంభమైంది. ఆదివాసీ సాంప్రదాయాల ప్రకారం వన దేవతల జాతరకు అంకురార్పణ జరిగింది. మేడారం సమ్మక్క – సారక్క జాతరలో అత్యంత కీలక ఘట్టమైన మండమెలిగే ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు ఆదివాసీలు. సమ్మక్క పూజారులు ఉదయాన్నే తలస్నానాలు ఆచరించి మేడారంలోని సమ్మక్క గుడి శుద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సమ్మక్క పూజారి సిద్ధబోయిన మునీందర్ ఇంటి నుంచి పసుపు, కుంకుమలు తీసుకొని డోలు వాయిద్యాల నడుమ పూజారులు సమ్మక్క గుడికి చేరుకుని.. పూజా సామగ్రిని శుభ్రం చేశారు. ఆ తర్వాత పసుపు, కుంకుమలతో అమ్మవార్లను అలంకరించారు.అలాగే, గ్రామ శివారులోని పోచమ్మ, మైసమ్మ ఆలయాల దగ్గర పూజాలు నిర్వహించారు. గ్రామంలోని బొడ్రాయిని పవిత్ర జలంతో శుద్ధి చేసి పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. గ్రామంలో దుష్ట శక్తులు రాకుండా కోడి పిల్లను, మామిడి తోరణాలు కట్టి రోడ్డుకు ఇరువైపులా బురక కర్రలు పాతి పూజలు చేశారు.మరోవైపు కన్నెపల్లిలోని సారలమ్మ గుడి దగ్గర కూడా మండమెలిగే పండుగను ఘనంగా నిర్వహించారు. ఆలయంతో పాటు అమ్మ వారి వస్త్రాలు, పూజా సామగ్రిని శుద్ధి చేసి ప్రత్యేక పూజలు చేసి మామిడి తోరణాలతో అలంకరించారు.ఇక రాత్రి సమయంలో సమ్మక్క ప్రధాన పూజారి కొక్కెర కృష్ణయ్య, పూజారులు కలిసి పసుపు, కుంకుమలు తీసుకొని బూర కొమ్ముల శబ్దాలు, డోలు వాయిద్యాల మధ్య సమ్మక్క గద్దె పైకి చేరుకుంటారు. గద్దెలపై పసుపు, కుంకుమల పెట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించి గద్దెల



ప్రాంగణంలోనే ఇవాళ రాత్రంతా జాగారం చేస్తారు. గురువారం ఉదయాన్నే సమ్మక్క పూజారులు పూజా సామగ్రితో మళ్లీ గుడికి వెళ్లి పూజలు చేస్తారు.జాతరకు సరిగ్గా వారం రోజుల ముందు ఈ మండమెలిగే పూజ చేస్తారు. ఈ పూజ జరిగిందంటే.. అధికారికంగా జాతర ప్రారంభమైనట్టే.. అంటే జాతర మొదలైందన్నమాట.. దీంతో భక్తజనం మేడారానికి పోటెత్తుతోంది.ఇక ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు మహా జాతర జరగనుంది. ఫిబ్రవరి 21న బుధవారం.. కన్నెపల్లి నుంచి సారలమ్మను గద్దెపైకి తీసుకొస్తారు. అదే రోజు పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజును, కొండాయి గ్రామం నుంచి గోవిందరాజును మేడారం గద్దలపైకి చేర్చుతారు.. 22న గురువారం.. చిలకలగుట్ట నుంచి సమ్మక్క తల్లిని తీసుకొచ్చి. గద్దెపై ప్రతిష్ఠించడంతో జాతర ప్రధాన ఘట్టానికి చేరుతుంది. 23న శుక్రవారం.. వన దేవతలు గద్దెలపై కొలువు దీరుతారు. 24న దేవతల వనప్రవేశంతో జాతర ముగుస్తుంది.ఈ ఏడాది జాతరకు గతంలో ఎన్నడూ లేని విధంగా భక్తులు వచ్చే అవకాశం ఉంది. దీంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది ప్రభుత్వం.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
జనరల్
NEWS
గురువారం 15 ఫిబ్రవరి 2024

# రైతులు - కార్మికుల జీవితాలతో బిజెపి చెలగాటం

**- ఎన్నికలు రాగానే యాత్రలు గుర్తుకు వస్తాయా?:**
**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ**

**తెలంగాణ వీణ/సిరిసిల్ల:** మండలానికి ఎన్ని నిదులిచ్చావో చెప్పి యాత్ర చేస్తే బాగుంటుందని ప్రశ్నించిన నేతలుమండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు వేములవాడ, కొండగట్టు ఆలయాలకు కేంద్ర ప్రభుత్వం నుండి ఎన్ని నిధులు తెచ్చావు.సిరిసిల్ల నియోజకవర్గానికి ఎన్ని నిధులు ఇచ్చావో చెప్పాలి.ఎన్నికల సమయంలో యాత్రలు తప్ప అభివృద్ధి,సంక్షేమం అంటే నీకు తెలుసా.రాముడి పేరు మీద ఓట్లు అడగడం తప్ప బండి సంజయ్ కు అభివృద్ధి ఎలా చేయలో తెలియదు.దేవుడి పేరు చెబుతూ రాజకీయాలు చేయడం తప్ప బండికి ఏం



తెల్వదు.అధికారం కోసం దేశ ప్రజలను నిండ ముంచుతున్న నరేంద్ర మోడీ నాయకత్వంలో మీరు పని చేస్తున్నారు.అభివృద్ధి చేయడం రాదు కానీ ప్రజలను రెచ్చగొట్టే మాటలు తెలుసు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప మిరు చేసింది ఇక్కడ ఏం లేదు.పొన్నం ప్రభాకర్ గారు ఇక్కడ ఎంపీగా ఉన్నప్పుడు ఈఎస్ఐ హాస్పిటల్,కేంద్రీయ విద్యకాయం మంజూరు చేయించారు.నల్ల చట్టాలు తెచ్చి రైతులను ఆగం జేస్తుంది మీరు.లిక్కర్ స్కంలో ఇరుక్కున్న కవిత ను కాపాడడంలో మీ పార్టీ పాత్ర ఉంది.నేరెళ్ల ఘటనలో చిత్ర హింసలకు గురైన బాధితులకు మీ కేంద్ర ప్రభుత్వం తరపున ఏటువంటి న్యాయం జరగలే మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నెరల్లా నరసింగం గౌడ్,మండల ఉపద్యక్షలు శ్రీకాంత్,రైతు సెల్ అధ్యక్షులు పొన్నాల పరుశురాం,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు,జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు గడ్డం మదుకర్,జిల్లా హ్యూమన్ రైట్ అధ్యక్షులు భరత్ గౌడ్,మండల నాయకులు కటకం రాజశేఖర్,కొత్త రవి,జిల్లా ఫిషర్ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్,మండల నాయకులు కొల శంకర్,ఆనంద్ తదితరులున్నారు.

# మేడారం జాతరకు వెళ్లలేని భక్తులకు టీఎస్ఆర్టీసీ గుడ్‌న్యూస్...

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లలేని భక్తులకు టీఎస్ఆర్టీసీ గుడ్‌న్యూస్ తెలిపింది. భక్తుల ఇంటికే సమ్మక్క- సారలమ్మ ప్రసాదాన్ని అందించే టీఎస్ఆర్టీసీ సౌకర్యం బుధవారం నుంచి అందుబాటులోకి రానుంది. ఈ సౌకర్యాన్ని ఆర్టీసీ లాజిస్టిక్స్ కౌంటర్లలో, పేటీఎం ఇన్ సైడర్ యాప్లో ఆన్లైన్ ద్వారా పొందవచ్చు. ఈ నెల 14 నుంచి 25 వరకు ఆఫ్లైన్, ఆన్లైన్లో బుక్ చేసుకున్న భక్తులను అమ్మవారి ప్రసారం అందిస్తామని టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సూచించారు. తెలంగాణాలో జరిగే అతిపెద్ద, విశిష్ట గిరిజన జాతర మేడారం సమ్మక్క-సారలమ్మల జాతర. ఈ జాతర రెండు ఏండ్లకు ఒక సారి జరుగుతుంది, సుమారు 900 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ జాతరను 1940 వ సంవత్సరం వరకు చిలుకల గుట్టపై గిరిజనులు మాత్రమే జరుపుకునే వారు, కాని 1940 తర్వాత



తెలంగాణా ప్రజలంతా కలిసి జరుపుకుంటున్నారు. ఏటేట జనం పెరుగుతుండడంతో జాతరను తెలంగాణ ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా జరుపుతూ వస్తుంది.ఈ ఏడాది ఈ మహాజాతర జరగనుంది. ఫిబ్రవరిలో 21 నుంచి 24వ తేదీ వరకు జాతర జరగబోతుంది. టీఎస్ఆర్టీసీ భక్తుల కోసం పెద్ద సంఖ్యలో బస్సులను ఏర్పాటు చేస్తుంది. ప్రతి డిపో నుండి వందల సంఖ్యలో మేడారం కు బస్సులను ఏర్పాటు చేస్తుంది. అలాగే 6 వేల ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. మేడారం జాతర ఈ నెల 21 నుంచి 24 వరకు జరుగుతుండగా.. భక్తుల రద్దీ దృష్ట్యా ఈ నెల 18 నుంచి 25వ తేది వరకు ఈ ప్రత్యేక బస్సులను నడపుతున్నట్లు తెలిపింది.అలాగే గత జాతరలో మాదిరిగానే ఈసారి కూడా సమ్మక్క- సారలమ్మ అమ్మవార్ల ప్రసా దాన్ని భక్తుల ఇంటికి చేర్చే కార్యక్రమాన్ని చేపట్టింది. దేవాదాయ శాఖతో ఆర్టీసీ సంస్థ లాజిస్టిక్స్ టీఎస్ఆర్టీసీ విభాగం ఇందుకోసం ఒప్పందం కుదుర్చుకుంది. దేవస్థానం నుంచి అమ్మవారి ప్రసాదంతో పాటు పసుపు, కుంకుమను భక్తులకు సంస్థ అందజేయనుంది.

# బిసి సిఎం నినాదంతో బిసిలను మోసం చేసిన బిజెపి...

**- బిసిలు శాసనసభా పక్ష నేతకు పనికిరారా ?**
**- బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల**

**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** బిసి సిఎం నినాదంతో బిజెపి బిసిలను మోసం చేసిందని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి పదవికి అర్హత ఉన్న బిసిలు శాసనసభా పక్ష నేతకు అనర్హులు ఎలా అయ్యారో తెలంగాణ రాష్ట్రంలోని రెండున్నర కోట్ల మంది బిసిలకు బిజెపి సమాధానం చెప్పాలని శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో బిజెపిని డిమాండ్ చేశారు. బిసి నినాదాన్ని బిజెపి బుట్ట దాఖలు చేసిందని ఆయన విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే బిసిని ముఖ్యమంత్రి చేస్తానన్న బిజెపి నేడు శాసనసభా పక్ష నేతను కూడా అగ్రకులాలకే కేటాయించి బిసి నినాదాన్ని బుట్ట దాఖలు చేసిందని ధ్వజమెత్తారు.బిజెపి శాసనసభ పక్ష నేతగా నిర్మల్ శాసన



సభ్యులు అగ్రకులానికి చెందిన ఏలేటి మహేశ్వర్ రెడ్డిని బిజెపి నియమించడం పట్ల జాజుల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బిజెపి బిసిలను మరోసారి మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో ఎల్‌బి స్టేడియంలో బిసి గర్జన నిర్వహించి బిసి ముఖ్యమంత్రి చేస్తామని లక్షలాదిమంది సాక్షిగా ప్రకటించి నేడు మాట మరిచి బిసి నినాదం తుంగలోకి తొక్కి కనీసం శాసనసభాపక్ష నేత కూడా బిసికి ఇవ్వకపోవడం చాలా సిగ్గుచేటని అన్నారు. బిసి ముఖ్యమంత్రి నినాదం బిజెపి ఎన్నికల ఎత్తుగడ కోసమే కాని బిసిలను నిజంగా ముఖ్యమంత్రి చేయాలని చిత్తశుద్ధి లేదనడానికి మహేశ్వర్ రెడ్డి ఎన్నికనే ప్రత్యక్ష సాక్షమని ఆయన అన్నారు. బిజెపి బిసిలకు క్షమాపణ చెప్పి మళ్లీ బిసిలను మోసం చేయనని వాగ్దానం చేయాలని జాజుల డిమాండ్ చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిసిలను ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ఆయన నిలదీశారు. బిసి ముఖ్యమంత్రి చేస్తామని, దళిత ముఖ్యమంత్రి చేస్తామని మల్లొకసారి ఇంకెప్పుడు మాట్లాడకూడదని జాజుల హెచ్చరించారు.

# ఇచ్చిన మాట ప్రకారం కొత్త ఉద్యోగాలను భర్తీ చేస్తున్నాం: సిఎం



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** నగరంలోని ఎల్ బి స్టేడియంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో పోలీసు ఉద్యోగాల భర్తీ నియామక పత్రాలను సిఎం రేవంత్ రెడ్డి అభ్యర్థులకు అందజేశారు. మొత్తంగా 13445 మందికి నియామక పత్రాలు ఇచ్చారు. 'నిరుద్యోగులారా అధైర్యపడకండి. మీ సమస్యలు పరిష్కరిస్తాం' అని సిం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం కొత్త ఉద్యోగాలను భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేసే బాధ్యత తనదేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. యువకుల ఉద్యమం వల్లే తెలంగాణ ఏర్పడిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీకి రాకుండా నల్లగొండకు పోయి గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం ఉద్యోగాల భర్తీని పట్టించుకోలేదని అన్నారు. కెసిఆర్ 10 ఏళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని ఆగం చేశారని అన్నారు. కంచెర గాడిదను ఇంటికి పంపి, ప్రజలు రేసు గుర్రాన్ని తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.'నిరుద్యోగ యువకులారా ఈ రాష్ట్రం మీదే. సాధించుకున్నది మీరే. మీ కోసం పనిచేయడానికి, మీ సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మీ కోసం 24 గంటలూ కష్టపడి పనిచేస్తా. మీరు ఆశీర్వదిస్తే మరో పదేళ్లు ఇందిరమ్మ రాజ్యం ఉంటుంది' అని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ , తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణా రావు, సిఎస్ శాంతి కుమారి, అనేక మంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ కొలువు సాధించిన కూరం ప్రశాంత్

**- ఘనంగా సత్కారించిన అంకంపాలెం గ్రామస్తులు, మిత్రబృందం**

**తెలంగాణ వీణ/అశ్వారావుపేట ప్రతినిధి:** ఇటీవల వెలువడిన కానిస్టేబుల్ ఫలితాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం అంకంపాలెం గ్రామానికి చెందిన కూరం దారయ్య తృతీయ కుమారుడు కూరం ప్రశాంత్ టిఎస్ ఎస్పి కానిస్టేబుల్ గా ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, మిత్రబృందం సంతోషం వ్యక్తం చేశారు. వ్యవసాయ ఆధారిత కుటుంబానికి చెందిన ప్రశాంత్ ఎటువంటి ప్రైవేట్ కోచింగ్ లేకుండా భద్రాచలం ఐటీడీఏ వారు కల్పించిన ఉచిత కోచింగ్ తీసుకొని, పట్టుదలతో శ్రమించి, తన కష్టానికి తగిన విధంగా పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించాడు. అదేవిదంగా భద్రాచలం ఐటీడీఏ సిబ్బంది కూడా ప్రశాంత్ నీ అభినందించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ ఉద్యోగ నిమిత్తం ట్రైనింగ్ కి వెళ్తున్నందుకు అంకంపాలెం మిత్రబృందం ప్రశాంత్ ను ట్రైనింగ్ దిగ్విజయంగా పూర్తిచేసి ఉద్యోగం చేస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరుతూ, మిత్రుడికి కుటుంబ సభ్యులకు స్వీట్లు పంచి సంతోషంతో శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అంకంపాలెం గ్రామ యువకులు కాక రమేష్, కోండ్రు రవి, మోకాళ్ళ వితేజ్, కోండ్రు శ్రావణ్, కూరం నాగేష్, నరసింహారావు, పైదా బాలు, వెంకటేష్, పోతురాజు, దిలీప్, సాయి, చరణ్, రాజేంద్ర, ధర్మరాజు, రాము, జయంత్, సతీష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## నేడు ప్రభుత్వ బంజారా ఉద్యోగులకు ప్రత్యేక క్యాజువల్ లీవ్....



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ప్రభుత్వ బంజారా ఉద్యోగులకు ప్రభుత్వం రేపు ప్రత్యేక క్యాజువల్ లీవ్ ప్రకటించింది. గురువారం సేవాలాల్ జయంతి సందర్భంగా క్యాజువల్ లీవ్‌ను ప్రభుత్వం ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు క్యాజువల్ లీవ్ ప్రకటిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. క్యాజువల్ లీవ్ ప్రకటించడంతో బంజారా కమ్యూనిటీకి చెందిన ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.సంత్ సేవాలాల్ మహారాజ్ 1739 ఫిబ్రవరి 15వ తేదీన అనంతపురం జిల్లా గుత్తి సమీపంలోని గొల్లలదొడ్డి దగ్గరున్న సేవాగఢ్‌లో జన్మించారని బంజారాల విశ్వాసం. ఆయన గొప్ప సంఘ సంస్క రణవాది. ఆధ్యాత్మిక గురువు. జగదంబకు అత్యంత ప్రియ భక్తు డు. బ్రహ్మచారి అయిన సేవాలాల్.. తన అద్వితీయ బోధనలతో యశస్సును పొందారు. బంజారాల హక్కులు, నిజాం, మైసూరు పాలకుల దాష్టీకాలకు వ్యతిరేకంగా.. 18వ శతాబ్దంలో సాగిన పోరాటంలో సంత్ సేవాలాల్ కీలక పాత్ర పోషించారు.

## పలు వివాహ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్మన్...



**తెలంగాణ వీణ/పెద్దపల్లి:** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామంలోని గోపీకృష్ణ ఫంక్షన్ హాల్ లో మంథని కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ దమ్మని లక్ష్మణ్ కుమారుడు మనీష్ - సుమన శ్రీ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ మంథని పట్టణంలోని మహాలక్ష్మి గార్డెన్స్ లో గంగారం గ్రామానికి చెందిన కుడుదుల కిష్టయ్య కుమారుడు నిఖిల్- నేహా గార్ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ .. క్రిష్ణ నగర్ లోని దేవి ఫంక్షన్ హాల్ లో మంథని పట్టణానికి చెందిన తాటి పద్మ- శ్రీనివాస్ గౌడ్ గార్ల కుమారుడు భరద్వాజ్ - ఉమా వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్

## సైన్స్ ఫెయిర్‌లో శ్రీవాణికి ప్రథమ బహుమతి

**తెలంగాణ వీణ/శాయంపేట:** మండల శివారు ఆరేపల్లికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు వనం శ్రీవాణికి సైన్స్ ఫెయిర్ లో ప్రథమ బహుమతి లభించింది. జిల్లా స్థాయి లో ఆన్లైన్ లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో ఉపాధ్యాయుల కేటగిరిలో ఆరేపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయురాలు వనం శ్రీవాణికి జిల్లా స్థాయి ప్రథమ బహుమతి లభించింది. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిని శ్రీమతి వాసంతి మరియు జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ గారి చేతుల మీదుగా ఈ బహుమతి అందుకోవడం జరిగింది. శ్రీవాణి ప్రస్తుతం వరంగల్లో ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు ఈ సందర్భంగా స్థానిక ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు వనం శ్రీవాణి అభినందించారు.

## వసంత పంచమి పర్వదినాన సామూహిక అక్షరాభ్యాసం

**తెలంగాణ వీణ/వీణవంక:** వీణవంక మండల కేంద్రంలో బుధవారం వసంత పంచమి పర్వదినాన శ్రీ సరస్వతి మందిర్ విద్యాలయంలో 22 మంది పిల్లలకు సామూహిక విద్యాభ్యాసం చేయించడం జరిగింది. అనంతరం సరస్వతి మాత కటాక్షం కొరకు హొమం నిర్వహించడం జరిగింది. శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాలయంలో నూతనంగా శిశు వాటికను ఏర్పాటు చేయగా, కోర్కల్ గ్రామానికి చెందిన నార్ల వెంకటేశ్వర్లు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రబంధ కాలనీ అధ్యక్షులు జోజుల ప్రహ్లాద రావు, సమితి కార్యదర్శి అయిత రాంబాబు, ప్రబంధకారిణి సభ్యులు వెన్నంపల్లి నారాయణ, పూర్వ విద్యార్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

**- పూజల్లో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**





**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** అభయాంజనేయ స్వామి అనుగ్రహంతో నియోజకవర్గం అంత పచ్చగా ఉండాలని ప్రతి కుటుంబం చల్లగా ఉండాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ఆకాంక్షించారు. బుధవారం చుంచుపల్లి మండలం పెనుబల్లి గ్రామంలో వేల్పుల మల్లేష్ అండ్ వారి సోదరుల ఆధ్వర్యంలో కన్నుల పండుగలా సాగిన నూతన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనువాస్, డీసీఎంఎస్ డైరెక్టర్ మల్లిబాబు యాదవ్, ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, అఖిల భారత యాదవ మహాసభ యువజన అధ్యక్షులు సిత్తారి సింహాద్రి యాదవ్, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, ప్రముఖ న్యాయవాది జీవీకే మనోహర్, యువజన కాంగ్రెస్ నాయకులు బొల్లం ఉదయ్ కుమార్, నాగరాజు యాదవ్, సాయి ముఖేష్, పెనుబల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థులు ఫిక్స్.. లక్కీ ఛాన్స్ కొట్టేసిన యువ నేత.....

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణ కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థులను అధిష్ఠానం ఎట్టకేలకు ప్రకటించింది. ముందు నుంచి జరుగుతున్న ప్రచారం మేరకు.. ఒక అభ్యర్థిగా మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి పేరును కన్ఫామ్ చేసింది. అయితే.. మరో అభ్యర్థిగా ఎవరూ ఊహించని విధంగా.. ఓ యువ నేత పేరును ఫిక్స్ చేసింది కాంగ్రెస్ అధిష్ఠానం. సికింద్రాబాద్ డీసీసీ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ యాదవ్‌ల పేర్లను ఏఐసీసీ ఖరారు చేసింది. ఈ మేరకు పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ఈరోజు ఉత్తర్వులు జారీ చేశారు.మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరికి.. అసెంబ్లీలో సీటు ఇవ్వకపోవటంతో ఎంపీగా ఛాన్స్ ఇవ్వనున్నారని అంతా భావించారు. ఈ మేరకు పార్టీలోనూ మొదటి నుంచి ప్రచారం జరుగుతోంది. అందుకు అనుగుణంగానే.. రేణుకా చౌదరిని రాజ్యసభ అభ్యర్థిగా అధిష్ఠానం ఫిక్స్ చేసింది. అయితే.. ఇప్పుడు యువ నేత, మాజీ ఎంపీ అంజన్ యాదవ్ కుమారుడు అనిల్ యాదవ్‌కు రాజ్యసభకు బెర్త్ కన్ఫామ్ కావడం పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది.నామినేషన్ దాఖలుకు మరికొన్ని గంటల సమయం మాత్రమే ఉన్న క్రమంలో అనూహ్యంగా అనిల్ కుమార్ యాదవ్ పేరు ఫైనల్ కావడం చర్చనీయాంశంగా మారింది. అయితే.. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో అనిల్ కుమార్ యాదవ్ ముషీరాబాద్ నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేశారు. కానీ.. ఆ ఎన్నిక ల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ చేతిలో ఓడిపోయారు. అయి తే.. ఇప్పుడు ఏకంగా పెద్దల సభకు వెళ్లే లక్కీ ఛాన్స్ కొట్టేశా డంటూ చర్చించుకుంటున్నారు. తెలంగాణలో మొత్తం మూడు రాజ్య సభ స్థానాలు ఖాళీ కానున్నాయి. ప్రస్తుతం ఉన్న బలాబలాల ప్రకారం.. కాంగ్రెస్‌కు రెండు సీట్లు దక్కనుండగా.. ఒకటి ఏఐసీసీకి, మరోకటి పీసీసీకి ఇస్తారని మొదటి నుంచి ప్రచారం జరిగింది. ఈ మేరకు తెలంగాణ నుంచి కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని రాజ్యసభకు పంపించాలని టీపీసీసీ భావించింది. ఈమేరకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్వయంగా వెళ్లి సోనియా గాంధీని రిక్వెస్ట్ కూడా చేశారు. అయితే.. చివరికి.. రెండు స్థానాలు పీసీసీకే దక్కటంతో.. ఈ విషయంలో రేవంత్ పాచిక పారలేదని చర్చ నడుస్తోం ది. తెలంగాణలో 3 రాజ్య సభ స్థానాలు ఖాళీ కానున్నాయి. బీఆర్ఎస్ ఎంపీలు జోగినపల్లి సంతోష్, వద్దిరాజు రవిచంద్ర, బడుగుల లింగయ్య యాదవ్‌ల పదవి కాలం ఏప్రిల్ 2వ తేదీతో ముగుస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ 3 స్థానాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ నోటిఫికేషన్ విడుదల చేసింది. నామినేషన్ల దాఖలుకు 15 చివరి తేదీ కాగా.. ఈ నెల 27వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యేల బలాబలాల ప్రకారం రెండు స్థానాలు అధికార కాంగ్రెస్ పార్టీ దక్కనుండగా.. మరొకటి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి దక్కనుంది. ప్రస్తుతం కాంగ్రెస్ ఇద్దరు అభ్యర్థులను ప్రకటించగా.. మరి బీఆర్ఎస్ అభ్యర్థి ఎవరన్నది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠగా మారింది.

# మత్తు పదార్థాల మీద ఉక్కుపాదం మోపుతాం

**- శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు**

**- మహిళా సంరక్షణ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యం: సీపీ తరుణ్ జోషి**

**తెలంగాణ వీణ/ఉప్పల్:** రాచకొండ కమిషనరేట్ నూతన కమిషనర్ గా నియమితులైన శ్రీ తరుణ్ జోషి ఐపీఎస్ బుధవారం సిపి ఆఫీస్ నేరేడుమెట్లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాచకొండలో పని చేస్తున్న డీసీపీ, ఏసీపీ ఇతర అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు రాకుండా మరియు ప్రాణాపాయం కలిగించే తీవ్రమైన రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరిత గతిన నేరనిరూపణకు కృషి చేస్తామని పేర్కొన్నారు. సివిల్, ఏఆర్, బెటాలియన్, ట్రాఫిక్ వంటి అన్ని విభా




గాలను సమన్వయంతో పని చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరా వినియోగం మీద ఉక్కుపాదం మోపుతామని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. గతంలో రాచకొండ అదనపు కమిషనర్ గా పని చేసిన అనుభవంతో రాచకొండ పరిధిలోని అన్ని ప్రాంతాల మీద సంపూర్ణ అవగాహన ఉందని, మూడు కమిషనరేట్లతో సమన్వయంతో కలిసి పనిచేస్తామని, ప్రజలకు ఎల్లవేళలా సేవలందిస్తామని, ప్రజా సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తామని పేర్కొన్నారు. నేరాలను అరికట్టడంలో అందరితో కలిసికట్టుగా పనిచేస్తామని, పోలీస్ సిబ్బంది సంక్షేమంపై కూడా దృష్టి సారిస్తామని ప్రత్యేకంగా పేర్కొన్నారు. ప్రజలు నేర భయం లేకుండా ఉండాలంటే అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి నేరాలను అదుపు చేయాలని పిలుపునిచ్చారు.డీసీపీ యాదాద్రి రాజేష్ చంద్ర ఐపీఎస్, డీసీపీ మల్కాజిగిరి పద్మజ ఐపీఎస్, డీసీపీ ఎల్ బి నగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డీసీపీ ఎస్బి కరుణాకర్, డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ ఎస్ఓటీ మురలీధర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పుల్వామా దాడిలో అమరులైన జవాన్లకు నివాళి

**తెలంగాణ వీణ/ఓయూ:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ( ఏ బీ వీ పి) కూకట్పల్లి విభాగ్ సికింద్రాబాద్ జిల్లాలోని యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాలలో పుల్వామా దాడిలో అమరులైన జవాన్లకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏబీవీపి నయకులు మాట్లాడుతూ సరిగ్గా ఇదే రోజు జమ్మూ కాశ్మీర్, శ్రీనగర్ హైవే రోడ్డుపైన 40 మంది వీర జవాన్లను పొట్టన పెట్టుకున్న పాకిస్తాన్ ఉగ్రవాదులు.ఈ దేశం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కుటుంబాన్ని వదిలేసి భారత సరిహద్దుల్లో వాళ్ల రక్తాన్ని చెమటగా మార్చుకొని రాత్రనకా పగలనకా ఈ యొక్క దేశంలో ఉన్నటువంటి 130 కోట్ల మంది ప్రజల కోసం తన యొక్క ప్రాణాలు పోయినా పర్వాలేదు ఈ దేశంలో ఉన్న ప్రతి ఒక్క వ్యక్తి సంతోషంగా ఉండాలనికోరుకుంటున్నారు. దేశం కోసం పనిచేస్తున్న ఇండియన్ ఆర్మీ జవాన్లకు దొంగచాటున వచ్చి పుల్వామా జిల్లాలో జవాన్ల పైన దాడి చేయడం కాదురా దమ్ముంటే భారత సైనికులకు ఎదురొచ్చి పోరాడాలని పాకిస్తాన్ తీవ్రవాదులకు హెచ్చరించారు. మీ యొక్క త్యాగాలకు ఇప్పుడు ఈ దేశం మరిచిపోదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ వైస్




ప్రిన్సిపాల్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలు, బేగంపేట్ టౌన్ సెక్రటరీ సాకేత్, బేగంపేట్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ రవితేజ, పూర్వ ఎస్ ఎఫ్ డీ స్టేట్ కో కన్వీనర్ పాండురంగ,కాలేజ్ ప్రెసిడెంట్ చంద్రకాంత్,కాలేజ్ జాయింట్ సెక్రటరీ,కాలేజ్ ఇంఛార్జ్ శివప్రసాద్, కాలేజ్ విద్యార్థులు మరియు ఏ బీ వీ పి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేపు చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డిచే ఎస్సేనుషియా సెలూన్ లాంజ్ ప్రారంభం

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** హైదరాబాదీలకు సరికొత్త అనుభూతిని అందించేందుకు విలాసవంతమైన సెలూన్ అత్తాపూర్‌లో ఎంట్రీ ఇచ్చేసిందని టెలివిజన్ ప్రొడ్యూసర్ కౌన్సిల్ అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ షరీఫ్ అన్నారు అంతర్జాతీయ బ్రాండ్‌లతో అందం, వ్యక్తిగత సౌందర్యం, కేశ సంరక్షణలో సేవలు అందించేందుకు ఎస్సెనుషీయా సెలూన్ లాంజ్ అత్తపూర్‌లో ఈనెల 16వ తేదీన చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి ప్రారంభించనున్నారని ఆయన చెప్పారు ఇక్కడ హెయిర్ కటింగ్, స్టైలింగ్, కలరింగ్, ఫేషియల్, చేతులను, పాదాలను అందంగా తీర్చిదిద్దే పద్ధతి, స్కిన్ కేర్.. ఇలాంటి సర్వీసులు స్త్రీ, పురుషులకు అందిస్తున్నారు. అని ఆయన అన్నారు.కొత్త టెక్నాలజీతో కూడిన సెలూన్ ఇంటీరియలర్‌లు, అధునాతన సీటింగ్, ఇటాలియను థీమ్ వంటివి కస్టమర్‌లకు ఎంతో అనుకూలంగా ఉంటాయి. అంతేకాదు సెలూన్లో నెయిల్ టెన్షన్స్, జెల్ పాలిష్, రిఫిల్స్ వంటి అనేక సేవలను అందిస్తున్నారు. స్నేహపూర్వకమైన వాతావరణాన్ని కల్పించడంలో ఎస్సెనుషియా సిబ్బంది ముందుంటారని ఎస్సెనుషియా యజమానురాలు శ్రీమతి స్వాతిరెడ్డి చెప్పారు.. కాఫీ లేదా జ్యూస్ తాగుతూ, ఆహ్లాదకరమైన సంగీతం వింటూ ఎస్సెనుషియా సర్వీసులు అందుకునే అవకాశం ఇక్కడ మాత్రమే




లభిస్తుందని వర్ధమాన నటుడు సోహెల్ అన్నారు సాధారణంగా మగవాళ్ళు అందానికి ప్రాధాన్యం ఇవ్వరు కానీ తమ సెలూన్‌ను సందర్శించిన వాళ్ళు మరో పది మందికి చెప్పేలా తమ సేవలుంటాయని చెప్పారు.చిన్నచిన్న లోపాలు కూడా బయటకి కనిపించకుండా చేసేందుకు హెయిర్ బ్రష్, హెచ్‌డీ మేకప్ టెక్నిక్స్ ఉపయోగిస్తున్నారు అని సినీ టీవీ నటి సునీత అన్నారు స్పెషల్ మేకప్‌తో పెండ్లికూతురును అందాల రాణిగా తీర్చిదిద్దుతున్నట్లు ఆమె తెలిపారు. గోళ్లకు మెరుగులు, మీ గోళ్ల అందాన్ని ఇనుమడింపజేసేందుకు పెయింట్, డెకొరేట్ వంటి నెయిల్ ఆర్ట్ సేవలు ఇక్కడ లభిస్తున్నాయని ఆమె తెలిపారు.

## చదువుకున్న చిన్ననాటి స్నేహితురాలు సునీత వారి యొక్క తల్లి సంవత్సరీక కర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు స్నేహితులు

**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** గత సంవత్సరం క్రితం ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామానికి చెందిన సురరావు సుశీల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం సుశీల సంవత్సరిక కర్మకు కార్యక్రమానికి టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్ హాజరై మృతురాలు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అశోక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నీరుకుళ్ళ గ్రామానికి చెందిన సురరావు సుశీలకు ఇద్దరు సంతానం కూతురు కుమారుడు ఉన్నారు కూతురు సునితా తన చిన్ననాటి చదువుకున్న స్నేహితురాలు అని తెలిపారు వారి యొక్క తల్లి మృతిచెందడం బాధకరవిషయం ఆమె మృతి పట్ల కుటుంబ సభ్యులు కన్నీటి శోకసంద్రంతో బాధలో



ఉన్నవారిని ఓదార్చి వారికి ధైర్యం చేకూర్చారు సునితాతో పాటు పాఠశాలలో చదువుకున్న స్నేహితులు కూడా ఈ కార్యక్రమంలో ఉన్నారు పిట్టల రాజమౌళి మండల రాజేందర్ చిమ్మని రమేష్ ఓదెల మొగిళి తుప్పరి రమేష్ తదితరులు పాల్గొన్నారు

గురువారం 15 ఫిబ్రవరి 2024

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం...

హైదరాబాద్

05



# సింగిరెడ్డి ధనపాల్ రెడ్డిని కాంగ్రెస్‌లో చేర్చుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదు

- గాంధీభవన్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తాం
- అవకాశ రాజకీయాలు చేసే ధన్ పాల్ రెడ్డిని పార్టీలో చేర్చుకోవద్దు,
- కాప్రా సర్కిల్ సీనియర్ కాంగ్రెస్ నేతల హెచ్చరిక



**తెలంగాణ వీణ/ఉప్పల్:** బీఆర్ఎస్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. పార్టీ సీనియర్ నాయకులు కె సీతారాంరెడ్డి, కొత్తఅంజిరెడ్డి, బొజ్జ రాఘవరెడ్డి, వెంకట్ రెడ్డి, కాసుల పోశయ్య గౌడ్ లు మాట్లాడుతూ గత పదేళ్లుగా బీఆర్ఎస్ అధికారాన్ని అనుభవించి కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేసిన ధనపాల్ రెడ్డి బీఆర్ఎస్ అధికారం కోల్పోగానే కాంగ్రెస్ లోకి వస్తాడంటే చూస్తూ ఎలా ఊరు కుంటామని అన్నారు గతంలో కాంగ్రెస్ లో ఉన్న ధన్ పాల్ రెడ్డి తన ఆస్తులను కాపాడుకోవడం కోసమే బీఆర్ఎస్ పార్టీలో చేరడం, మళ్లీ కాంగ్రెస్ పార్టీకి వచ్చిన పార్టీకి ఎలాంటి ఉపయోగం లేదన్నారు. ధనపాల్ రెడ్డిని పార్టీ లోకి తీసుకుంటే పార్టీ కార్యాలయం గాంధీభవన్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకు వెళ్లినట్లు వారు తెలిపారు. ధన్ పాల్ రెడ్డికి (లీడర్ ) నాయకత్వ లక్షణాలు లేవని వారు విమర్శించారు.

# ఎంపీడీవోగా గీతారెడ్డికి శాలువతో సన్మానం చేసిన ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఘట్కేసర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతన ఎంపిడిఓగా ఎల్ గీతారెడ్డి ఉదయం పదవీ భాధ్యతలు చేపట్టిన సందర్భంగా రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి గీతారెడ్డి కి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరికీ అందేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో నందకిషోర్, సీనియర్ అసిస్టెంట్ కుమార్, మండల కార్యాలయ సిబ్బంది ఉమా, అంజలి, మధు,కుమార్, షరీఫ్, దినేష్, లక్ష్మమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ రింగు రోడ్డులో ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు




**తెలంగాణ వీణ/ఉప్పల్:** 15.01.2024 నుండి 14.02.2024 వరకు పాటించిన "జాతీయ రహదారి భద్రతా మాసానికి" సంబంధించి, బుధవారం 14.02.2024న ఉప్పల్, రోడ్డులో కమీషనర్ పర్యవేక్షణలో రోడ్డు భద్రతా విభాగం, రాచకొండ ద్వారా జాతీయ రహదారి భద్రతా మాస ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసు, రాచకొండ. ఈ కార్యక్రమంలో కింది అధికారులు పాల్గొన్నారు. 1)కె.మనోహర్, డివై, కమీషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్, రాచకొండ, 2) ఎస్ ఎన్ జావేద్, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, రోడ్ సేఫ్టీ, రాచకొండ, 3)అర్జున్ రుమల్లా, మ్డటెక్నిప్ ఎఫ్ఎంసి (వాల్యూమ్ ఆర్గనైజేషన్)అతని బృందం, 4)నరేంద్ర, డైరెక్టర్, ఫైనాన్స్, టెక్నిప్ ఎఫ్ఎంసి, 5)అనీష్ కుమార్, సేఫ్టీ హెడ్, టెక్నిప్ ఎఫ్ఎంసి,6)సుజాత, కోఆర్డినేటర్, టెక్నిప్ ఎఫ్ ఎం సి,7) డా. వసుధ, ప్రిన్సిపల్ పనామియా మహా విద్యాలయ, ఆర్ కె ఎస్ సి ట్రాఫిక్ మార్షల్స్, రోడ్ సేఫ్టీ వింగ్, ట్రాఫిక్, ఎల్ఓ పిఎస్ , మహిళా పిఎస్,టి టి ఐ రాచకొండ అధికారులు, సిబ్బంది. ఈ కార్యక్రమంలో అధికారులు హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ ధరించడం, డ్రింక్, డ్రైవ్ మిక్స్ చేయవద్దు, ఓవర్ స్పీడ్ మానుకోండి, సెల్ మానుకోండి, రోడ్డు భద్రతా నియమాలు, నిబంధనలు, భద్రతా చర్యల యొక్క ప్రాముఖ్యత గురించి సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఫోన్ డ్రైవింగ్ మొదలైనవి. ప్లేకార్డ్‌లను చూపించారు, ఎల్ఈడి స్క్రీన్ వాహనం ద్వారా రోడ్డు భద్రత వీడియోలను ప్రదర్శించారు.

# రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్



**తెలంగాణ వీణ/ఉప్పల్:** బుధవారం హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ జిహెచ్ఎంసి ఈ ఈ నాగేందర్ , డి ఈ నాగమణి ,ఏ ఈ సాయి కిరణ్ , వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ రాథోడ్ తో కలిసి గోకుల నగర్ లో కొత్త రోడ్డు పనులను అధికారులతో కలిసి రోడ్డు పనులు ఎలా జరుగుతున్నాయని చూడడం జరిగింది.

# కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు...







**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా డివిజన్ లో బీఆర్ఎస్ ఖాళీ అవుతోంది. కాంగ్రెస్ పార్టీకి మద్ధతుగా కాప్రా డివిజన్ నుండి పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయి. తాజాగా మాజీ ఎమ్మెల్యే సీనియర్ కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంత్ రావు,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి , జంగయ్య యాదవ్,అంజి రెడ్డి ,సీత రామ్ రెడ్డి ,సింగి రెడ్డి వెంకట్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ లో చేరిన మాజీ వార్డ్ సభ్యులు మచ్చ శ్రీకాంత్ గౌడ్, మైనారిటీ ప్రెసిడెంట్ ఎండీ.ఆలి,బీసీ సెల్ ఆర్గనైజర్ ప్రదీప్ ఎస్.సి సెల్ (జి .స్ ) జీ. సోమనాథ్ జాయింట్ సెక్రటరీ జీ. మధు కుమార్ బి .ర్ .స్ కార్యకర్తలు గజెందర్ రావు, నరేందర్, నర్సింహ,శ్రీకాంత్ చారి,మహేష్,అనిత, శిరీష, సౌజన్య,వసంత, రుపా, అంజమ్మ, మదు, సుగుణ, శభిర్, శంకర్, మూర్తి,యాసిన్, రసిధ్,కిరణ్,రాజు,భగత్,పద్మ, బిక్షపతి,హరీష్, చంద్రయా, రెహమాన్,ముర్తుజా, మరియు దాదాపుగా 150 మంది పైగా బి ఆర్ ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

# అభ్యర్థులకు ఉచిత బస్సులను ఏర్పాటు చేయండి: కలెక్టర్



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** బీసీ ఎస్సీ గిరిజన సంక్షేమ మైనార్టీ శాఖల్లో జూనియర్ లెక్చరర్లు పిజిటిలు లైబ్రరియన్లు ఫిజికల్ డైరెక్టర్లుగా ఎంపికైన 61 మంది అభ్యర్థులకు 15వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందజేయనున్నందున హైదరాబాద్ తీసుకెళ్ళుటకు ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ చాంబర్ లో ఎంపికైన జూనియర్ లెక్చరర్లు, పిజిటిలు, లైబ్రేరియన్లు, పిడిలను హైదరాబాద్ తీసుకెళ్లే అంశంపై బీసీ ఎస్సి ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల్లో జూనియర్ లెక్చరర్లు పిజిటీలు లైబ్రరేయన్లు పీడీలుగా ఎంపికైన అభ్యర్థులు ఉద్యోగ నియాక మంత్రాలను ముఖ్యమంత్రి అందచేయనున్నందున హైదరాబాద్ తీసుకెళ్లాల్సి ఉన్నట్లు చెప్పారు. అభ్యర్థులు తిరిగి క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత మనపై ఉందని చెప్పారు. బీసీ సంక్షేమ శాఖలో 34 మంది ఎస్సీ సంక్షేమ శాఖలో 11 మంది గిరిజన సంక్షేమ శాఖలో 12 మంది మైనారిటీ సంక్షేమ శాఖలో 4గురికి గురువారం నియామక ఉత్తర్వులు అందచేయనున్నట్లు చెప్పారు. మొత్తం 61 మందిని హైదరాబాద్ తీసుకెళ్లేందుకు కొత్తగూడెం నుండి రెండు ఉచిత బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి బస్సుకు ఇద్దరు లైజన్ అధికారులను ఏర్పాటు చేయాలని చెప్పారు. హైదరాబాద్ వెళ్లే అభ్యర్థుల సమాచారం పోర్టల్ లో నమోదు చేయాలని చెప్పారు. ఉదయం 5.30 గంటలకు కొత్తగూడెం నుంచి రెండు బస్సులు బయలుదేరి నిర్దేశించిన సమయంలోగా హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియానికి చేరుకోవాలని ఆమె సూచించారు. ఇందుకొరకు ఆయా శాఖల అధికారులు నియామకపు ఉత్తర్వులు అందుకోనున్న అభ్యర్థులకు ముందస్తుగా సమాచారం అందించి సమాయత్తం చేయాలని చెప్పారు. దూరపు ప్రాంతాలల్లో ఉన్న అభ్యర్థులు ముందుగానే కొత్తగూడెం చేరుకునే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. డిఆర్ఓ రవీంద్రనాథ్, బీసీ సంక్షేమ అధికారి ఇందిర, మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, బిసి గురుకుల జిల్లా కన్వీనర్ రాణి, ఎస్సి రీజనల్ కో ఆర్డినేటర్ ప్రత్యూష, ఎస్సి అభివృద్ధి అధికారి అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# వసంత పంచమి శుభాకాంక్షలు తెలిపిన చిలుక నగర్ కార్పొరేటర్ బర్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్





**తెలంగాణ వీణ/ఉప్పల్:** చిల్కానగర్ డివిజన్లోని ధర్మపురి కాలనీలో శిరిడి సాయిబాబా ఆలయంలోని సరస్వతీ మాత ఆలయంలో ప్రత్యేక పూజ మరియు హెూమం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్,కార్పొరేటర్ బనాల గీత మాట్లాడుతూ సకల విద్యా స్వరూపిణి పరాశక్తి జ్ఞానం ప్రధాయిని శ్రీ సరస్వతి దేవి అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని వారు అన్నారు, అదేవిధంగా షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ గణపతి సరస్వతి దేవి హెూమ కార్యక్రమాన్ని కనుల పండగల జరిగిందని, అనంతరం అధ్యక్షులు మధుకర్ రెడ్డి ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఎంతో అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శిరిడి సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షులు మధుకర్ రెడ్డి, వేణుగోపాల్, మాణిక్ ప్రభు,భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామ రావు, ప్రకాశం, పద్మ, సృవంతి, విజలష్మి, భవానీ , లలిత, స్వర్ణ లత మొదలగు వారు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 6 గ్యారంటీలలో మూడు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** తెలంగాణలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారెంటీలో భాగంగా మూడో గ్యారెంటీ ని అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని అర్హులైన ప్రజలందరికీ ఈ గృహ జ్యోతి పథకం ఇప్పించాలని అదే మాదిరిగా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్నటువంటి ఈ గ్యారెంటీ పథకాలన్నీ ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీనీ ప్రజల్లో బలపరుస్తూ రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కోరడమైనది, రానున్న లోక సభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలనీ కోరడమైనది.

# మంచినీటి పైప్‌లైన్ కోసం రోడ్డును తవ్వి వదిలేసిన అధికారులు

- బిజెపి నేత సంఘీ స్వామి యాదవ్





**తెలంగాణ వీణ/ఉప్పల్:** చిలుకనగర్ చౌరస్తా లో మంచి నీటి పైపు లైన్ కోసం రోడ్డుని త్రవ్వి 6 నెలలు అవుతున్న అలాగే వదిలివేయడం వలన ఆక్సిడెంట్లు జరుగుతున్నాయని ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నా పట్టించుకోని జలమండలి, జిహెచ్ఎంసి అధికారులు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని బిజెపి నేత సంఘీ స్వామి యాదవ్ .చిలుకనగర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి. మల్లిఖార్జున నగర్ కాలనీ ప్రెసిడెంట్ అన్నారు, నాంపల్లి అశోక్ సోషల్ మీడియా కన్వీనర్పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ సదానందంకు సహాయం

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** సీనియర్ జర్నలిస్ట్ కరాటే సదానందం డిస్క్ సంబంధిత నొప్పితో ఇబ్బంది పడుతు చికిత్స తీసుకుంటున్నారు. బుధవారం మీడియా మిత్రుల ద్వారా విషయం తెలుసుకున్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మానవతా దృకృథంతో స్పందించి సదానందం ఆరోగ్య పరిస్థితి వాకబు చేసి నెల రోజులకు సంబంధించిన మందులతో పాటుగా పౌష్టికాహారం కోసం డ్రై ఫ్రూట్స్ అందించారు. అనునిత్యం ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చే పాత్రికేయ మిత్రులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అక్రిడెషన్ లేని విలేకరులకు కూడా హెల్త్ కార్డులు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక చేసిందని అతి త్వరలో సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో దీన్ని అమలు చేయనున్నారని విలేకరులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు బొల్లం ఉదయ్ కుమార్, నాగరాజు యాదవ్, సాయి ముఖేష్, సీనియర్ పాత్రికేయులు సీమకుర్తి రామకృష్ణ, సైదులు, కాకటి బాబు, పొన్నం ఉపేందర్ నాయడు, కరాటే మాస్టర్ ఈ మొగిలి తదితరులు పాల్గొన్నారు.



## పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి: యూటీఎఫ్



**తెలంగాణ వీణ/చింతలపూడి:** ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఏపీ జెఎసి దశల వారీ ఉద్యమ కార్యాచరణలో భాగంగా, ఉద్యోగులకు రావలసిన ఆర్థిక బకాయిల చెల్లింపు, ఇంటీరియమ్ రిలీఫ్ 30 శాతం డిమాండ్ తదితర అంశాలపై నిరసనగా నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరైన జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ చింతలపూడి ఉపాధ్యాయ బృందం. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి, పూరేటి శ్రీనివాసరావు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిఆర్ రెడ్డి డిగ్రీ కాలేజీలో 40 మంది విద్యార్థులకు రక్తదానం



**తెలంగాణ వీణ/ఏలూరు రూరల్:** ఏలూరు లైన్స్ క్లబ్ మరియు సర్ సిఆర్ఆర్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో సి ఆర్ రెడ్డి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 40 మంది విద్యార్థులు రక్తదానం చేశారని జిల్లా రెడ్డి క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల కరస్పాండెంట్ కే ఏ విష్ణు మోహన్ మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేసినట్లేనని, విద్యార్థులందరూ చదువుతోపాటు ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాల్లో కూడా భాగస్వాములు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరప్రసాదరావు, సి ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే ఏ రామరాజు, ఏలూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు కడియం ప్రసాద్ బాబు,కార్యదర్శి ఎమ్ చలపతి రావు, ఇమ్మానుయేలు, ఎన్సిసి ఆఫీసర్ ఎం. నవీన్ కుమార్, పి ఆర్ ఓ కె.వి రమణ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ టెంపుల్‌లో అన్నదానం







**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** శ్రీ విజయ విఘ్నేశ్వర ఆలయంలో బుధవారం గణేష్ భక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. అన్నదానం అనంతరం ఆయన మాట్లాడుతు అందరు కలసి ఇలా అన్న దాన కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారులు పల్లపోతు వాసు, సంకా శ్రీనివాస్ రావు, పల్లపోతు నవీన్, దీపక్ అగర్వాల్, బోగా నారాయణ, బోగా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 16న గ్రామీణ బందును జయప్రదం చేయండి: సీఐటీయూ

**తెలంగాణ వీణ/చింతలపూడి:** 16న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను గ్రామీణ బందును జయ ప్రదం చేయండి.దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని మత తత్వ దేశంగా మార్చాలని కార్పొరేట్ సంస్థలకు కారు చవకగా ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతున్నారని ప్రభుత్వ రంగ సంస్థలలో 100% ప్రైవేటు భాగస్వామి కల్పించి దేశాన్ని దేశ ప్రజలపై అప్పుల భారం మోపుతున్నారని సిఐటియు చింతలపూడి మండల అధ్యక్షులు నత్త వెంకటేశ్వరరావు విమర్శించారు. చింతలపూడి మండల పరిధిలో ఫిబ్రవరి 16, న జరుగుతున్న సమ్మెను ఆ సందర్భంగా జరుగుతున్న గ్రామీణ బంధును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.మండలంలో అసంఘటితరంగా కార్మికులు సంఘ టితంగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తీసుకు వచ్చారు. ఫలితంగా కార్మికులకు తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధాని మాట్లాడే మాటలు పచ్చి అబద్దాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఫిబ్రవరి 16, జరుగు దేశ వ్యాప్తంగా సమ్మెను గ్రామీణ బందును, మండలంలో కార్మికులు అంగన్వాడి, ఆశ, మున్సిపల్, మెప్మా ఆర్పి, వివో ఏ,లు మెడికల్ అండ్ హెల్త్, ఉద్యోగ సంఘాలు, రవాణా రంగం, భవన నిర్మాణ కార్మికులు, మరియు రైతులంతా వ్యవసాయ కూలీలంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ఏలూరు సుబ్బమ్మ దేవి స్కూల్ నందు తరగతులకు ఏలూరు ఎమ్మెల్యే శంకుస్థాపన

**తెలంగాణ వీణ/ఏలూరు రూరల్:** ఏలూరు నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మాజీ డిప్యూటీ సీఎం ఏలూరు శాసనసభ్యులు, ఏలూరు వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు గౌరవనీయులు, పెద్దలు శ్రీ ఆళ్ల నాని గారు అమృత హస్తాల మీదుగా ఏలూరు 38వ డివిజన్ గౌరవ కార్పొరేటర్ తోట హేమ మాధురి సుధీర్ ఆధ్వర్యంలో ఏలూరు ఈదర సుబ్బమ్మ దేవి హై స్కూల్ నందు నూతన తరగతులు బిల్డింగ్ నిమిత్తం 15 లక్షల రూపాయలతో శంకుస్థాపన ఆళ్లనాని అమృత హస్తాల మీదగా శంకుస్థాపనచేయడం జరిగింది.ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, గౌరవమేయర్ నూర్జహాన్ పెదబాబు, డిప్యూటీ మేయర్లు, శ్రీ గుడిదేశీ శ్రీనివాస్, శ్రీ నూక పెయి సుధీర్ బాబు ఏలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ నెరసు చిరంజీవి, క్లస్టర్ 3 ప్రెసిడెంట్ మంచెం మైబాబు, మున్సిపల్ కమిషనర్,కోఆప్షన్ సభ్యులు, చైర్మన్లు, కార్పొరే టర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, గౌరవ మహిళలు,38వ డివిజన్ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సమావేశం...




**తెలంగాణ వీణ/ఏలూరు రూరల్:** ఓట్ల తొలగింపుకు ఫారం-7కి 0.1 శాతం మించిన ధరఖాస్తులు పరిశీలనకు రెండు ప్రత్యేక బృందాలు... నియోజకవర్గ పరిధిలో పారం-7 కి ధరఖాస్తులు 0.1 శాతం కన్నా ఎక్కువ వస్తే ఆ ఓట్లను తొలగింపు పరిశీలనకు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఏలూరు జిల్లా ఓటర్ల జాబితాలోని అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ లోని గౌతమి సమావేశ మందిరంలో బుధవారం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి , కలెక్టరేట్ ఏవో కె. కాశీవిశ్వేశ్వరరావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు డి. రత్నబాబు(బిఎస్ పి), నెరుసు నెలరాజ(బిజెపి), పి. ఆదిశేషు(సిపిఎం), ఆర్. సత్యనారాయణ(ఆమ్ ఆద్మీ), పాలి ప్రసాద్(టిడిపి),కలవకొల్లు సాంబ(వైఎస్ఆర్ సిపి) తదితరులు హాజరయ్యారు.విడుదల చేసిన తుది ఓటర్ల జాబితా పరిశీలన చేసిందీ లేనిదీ ఆయా రాజకీయపక్షాల ప్రతినిధులను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఫారం-7 కి ధరఖాస్తులు 0.1 శాతం లోపు , పైన ఉంటే వాటిని పరిశీలించేందుకు జిల్లా స్థాయిలో డిప్యూటీ కలెక్టర్లతో కూడిన రెండు బృందాలను నియమించామన్నారు. కమిటీ పరిశీలన అనంతరం సంబంధిత ఓట్ల తొలగింపుకు జిల్లా ఎన్నికల అధికారిగా తాము చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే 0.1 శాతం కన్నా ఎక్కువ వస్తే ఆ ఓట్లను తొలగించాలంటే రాష్ట్ర స్థాయిలో కమిటీ పరిశీలించి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి సమర్పించడం జరుగుతుందన్నారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా నిర్దేశించిన సంఖ్య మేరకు అనుబంధ పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాధనలు అందజేయాలని రాజకీయపక్షాల ప్రతినిధులను ఆయన కోరారు. సంబంధిత వివరాలు ఆయా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులకు అందజేస్తే సంబంధిత బృందాలతో పరిశీలన జరిపి అనుబంధ పోలింగ్ స్టేషన్లకు అవసరమైయితే ఎన్నికల కమీషన్ కు ప్రతిపాధనలు పంపడం జరుగుతుందన్నారు.జిల్లాలో తుది ఓటర్ల జాబితా విడుదలనాటికి 16,24,416 ఓట్లు నమోదుకాగా అనంతరం కొత్తగా ధరఖాస్తుచేసిన వాటి పరిశీలన అనంతరం నేటికి 16,25,618 కు చేరిందన్నారు. జిల్లాలో ఫిబ్రవరి 14వ తేదీ నాటికి అందిన ధరఖాస్తుల్లో 17,010 ధరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. వాటిలో ఫారం-6 కింద 4,034, ఫారం-7 కింద 7,562 ,ఫారం-8 కింద 5,414 పరిశీలనలో ఉన్నాయన్నారు. వీటన్నింటిని త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇవి సప్లమెంట్ ఓటర్ల జాబితాలో చేర్చడం జరుగుతుందన్నారు.

## ఈవీఎంలను పరిశీలించిన కలెక్టర్




**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** ఎన్నికల ప్రక్రియలో ఈవిఎం మొదటి దశ పరిశీలన అత్యంత ప్రధానమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. బుధవారంకొత్తగూడెం ఆర్డిఓ కార్యాలయంలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు అలాగే వివిఫ్యాట్ మొదటి దశ పరిశీలనఈవిఎం గోదామును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లాకు ఎన్నికల సంగం కేటాయించిన 1588 బ్యాలెట్ యూనిట్లు, 1424 కంట్రోల్ యూనిట్లు అలాగే 1683 వివి పాట్లు మొదటి దశ పరిశీలన చేపట్టినట్లు చెప్పారు. గురువారం వరకు పరిశీలన ప్రక్రియ మొత్తం పూర్తి అవుతుందని చెప్పారు. మొదటి దశ ప్రక్రియ పూర్తి చేసిన అనంతరం ఈవిఎం కంట్రోల్ యూనిట్లు వివి పాట్లు ఈవిఎం గోదాములో భద్రపరచనున్నట్లు చెప్పారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో బాగంగా ఈవిఎం పరిశీలన కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పరిశీలనలో ఈసిఐఎల్ కు చెందిన సాంకేతిక నిపుణుల బృందం పనితీరును క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. సిసి టివి పర్యవేక్షణలో మొదటి దశ పక్రియ జరుగుతున్నట్లు చెప్పారు. అనంతరం ఈవిఎం గోదామును పరిశీలించారు. గోదాముకు జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్ అండ్ బిఈఈ వెంకటేశ్వరరావు, కొత్తగూడెం తహసిల్దార్ పుల్లయ్య, ఎన్నికల విభాగం నాయబ్ తహసీల్దార్ రంగా ప్రసాద్, సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎలక్షన్లో పోలీసులు అందరూ సక్రమంగా పనిచేయాలని డీఎస్పీ వెల్లడి



**తెలంగాణ వీణ/ఏలూరు రూరల్:** ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఐపీఎస్ వారి యొక్క ఆదేశాలపై ఏలూరు డిఎస్పీ ఇ శ్రీనివాసులు గారు ఈ రోజు అనగా 14.02.2024 వ తేది నాడు ఏలూరు సబ్ డివిజన్ పరిధిలోని, ఏలూరు 1,2,3 టౌన్ కైకలూరు రూరల్ మరియు నిడమరు ఇన్స్పెక్టర్ లు సిఐ లు పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి ఏలూరు రామ చంద్ర ఇంజీరింగ్ కాలేజీ లో ఒక్క రోజు ట్రైనింగ్ ప్రోగ్రాం ను నిర్వహించడం జరిగింది.జిల్లాలోని ఏలూరు సబ్-డివిజన్ డిఎస్పీ యొక్క ఆద్వర్యంలో ఒక్క రోజు ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏలూరు సబ్ డివిజన్ పోలీసు అదికారుల తో డిఎస్పీ గారు మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్ పాటించలి అని, పోలీస్ డిపార్ట్మెంట్ లో ఉన్న ప్రతి ఒక్కరు నీతి నిజాయితీగా, నిస్వార్ధముగా కష్టపడి పనిచేయాలని, ప్రతి విషయాన్ని సూక్ష్మంగా పరిశీలించి బాధ్యతగా ఉద్యోగ విధులు నిర్వహించాలని,ఎన్నికల సమయంలో పోలీసుల పాత్ర సురక్షితమైన మరియు శాంతియుత వాతావరణాన్ని సృష్టించడమేనని ఇక్కడ పౌరులు భయం లేకుండా వారి ఓటు వేసే ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకునేలా చూడటం.ఓటరు అణచివేత వ్యూహాలను (ఓటర్ బెదిరింపు, బలవంతం లేదా ఏవైనా ప్రయత్నాలు వంటివి) నిరోధించడం,సున్నితమైన ఎన్నికల సామగ్రి మరియు మౌలిక సదుపాయాలను భద్రపరచడం. ట్రాఫిక్‌ను నిర్వహించడం మరియు బ్యాలెట్ పేపర్లు, ఇతర పోల్ మెటీరియల్‌ల సురక్షితమైన రవాణా మరియు నిల్వ ఉండేలా చూసుకోవడం ర్యాలీలు మరియు నిరసనల సమయంలో, ఆటంకాలు మరియు ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడటం. హిస్టరీ షీటర్‌లు, అసాంఘికశక్తులపై నిరంతర పర్యవేక్షణ చెయ్యాలి .గత ఎన్నికల నేరాల చరిత్ర కలిగిన వ్యక్తుల పై నిఘా ఉంచి చెక్ పోస్ట్ ల వద్ద నగదు ,మద్యం,నాటు సారాయి,గంజాయి ఇతర అక్రమ రవాణాను అరికట్టుటకు వాహన తనిఖీ చేపట్టాలి.పై నిభందనలు పాటిస్తూ అందరూ ఐక్యమత్యం గా కష్టపడి పనిచేస్తే పోలీస్ డిపార్ట్మెంట్ కి మంచి పేరు వస్తుందని, అలాగే జిల్లాకు కూడా మంచి పేరు వస్తుందని ఈ సందర్భంగా మీటింగ్ కు వచ్చిన పోలీస్ అధికారులు అందరికీ ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం లో ఏలూరు డిఎస్పీ అవగాహన కల్పించారు.


## రైతులపై దమన కాండను ఖండించాలి: రైతు సంఘాలు వెల్లడి



**తెలంగాణ వీణ/ఏలూరు రూరల్:** రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ డిల్లీకి వస్తున్న రైతులపై ఫిబ్రవరి 13వ తేదీన టియ్యర్ గ్యాస్ ఉపయోగించి,లాఠీచార్జి చేసి దమన కాండకు పాల్పడిన కేంద్ర ప్రభుత్వ చర్యను ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం తీవ్రంగా ఖండిస్తోంది.ఈ చర్యను ప్రజాసంత్ర వాదులందరరూ ఖండించాలని కోరారు.డాక్టర్ స్వామినాథన్ సిఫారసుల మేరకు అన్ని పంటలకు సి2ం50 శాతం కలిపి మద్దతు ధరల చట్టం తీసుకురావాలని, రైతు,కౌలురైతుల పండిస్తున్న అన్ని రకాల పంట రుణాలను మాఫీ చేయాలని, కేరళ తరహా పద్ధతిలో రుణ ఉపశమను చట్టం తీసుకురావాలని,విద్యుత్ ప్రైవే టీకరణ బిల్లును 2022ను ఉపసంహరించుకోవాలి, నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని తదితర కార్మిక,కర్షకల డిమాండ్లతో ఫిబ్రవరి 16వ తేదీన జరిగే గ్రామీణ బంద్, శ్రామికుల సమ్మె ను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య పిలుపునిచ్చారు. ఈరోజు ఏలూరు లో స్ఫూర్తి భవన్ నందు ఆంధ్ర ప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం రావెళ్ళ రాజారావు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా పి.జమలయ్య మాట్లాడుతూ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి కౌలురైతులందరికి పంట రుణాలలు అందించాలని,రిజర్వ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధన ప్రకారం 1,60లక్షలవరుకకు ఎటువంటి షూరిటీ లేకుండా వ్యవసాయ పంట రుణాలు ఇవ్వాలని, విద్యుత్ రంగాన్ని ప్రవేట్ రంగానికి అప్పగించరాదని, పార్లమెంట్ లో పెట్టిన విద్యుత్ బిల్లు 2022,ను వెంటనే ఉపసంహరించుకోవాలని, ఉద్యమ సందర్భంగారైతులపై పెట్టిన 75 వేల కేసులను ఉపసంహరించుకోవాలని, ఉద్యమం సందర్భంగా మరణించిన 750 మంది రైతు కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి డేగా ప్రభాకర్ మాట్లాడుతూ కార్మికులకు సంక్షేమానికి సంబంధించిన 39 చట్టాలు రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లెబర్ కోడ్ లు తీసుకొచ్చారని ఈ లేబర్ కోడ్ లు వెంటనే రద్దు చేయాలని కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఉండే విధంగా నిర్ణయించి అమలు చేయాలని కోరు. ఎం కృష్ణ చైతన్య మాట్లాడుతూ కరువు, తుపానుల వల్ల దెబ్బతిన్న పంటలకు పెట్టుబడి రాయితీ పంటల భీమా పరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పంటలు దెబ్బతిన్న ప్రాంతంలో రైతుల రుణాలను మాఫీ చేసి ఆదుకోవాలని కోరారు.కౌలురైతుల సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి దొంతాకృష్ణ,రైతుసంఘం జిల్లా కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు, జిల్లా కౌలురైతుల సంఘం నాయకులు టి. ప్రసాదు, చాపలమడుగు నరసింహారావు,కె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## సరస్వతీ దేవి పూజల్లో మురళీధర్ రావు, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు

**తెలంగాణ వీణ/ఉప్పల్:** సరస్వతీ పూజా సమితి రామంతపూర్ వారి ఆధ్వర్యంలో బుధవారం పాండురంగ స్వామి గుడి దగ్గర నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మధ్యప్రదేశ్ బిజెపి ఇన్చార్జ్ మురళీధర్ రావు రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు వసంత పంచమి సందర్భంగా సరస్వతీ పూజ కార్యక్రమాలలో పాల్గొని చిన్నపిల్లలకు సరస్వతి దేవి పుట్టినరోజు సందర్భంగా విద్యాభ్యాసం చేయించడం జరిగింది,ఈ సందర్భంగా మురళీధర్ రావు మాట్లాడుతూ వసంత పంచమి అంటే చదవుల తల్లి సరస్వతీ దేవి పుట్టిన రోజు కాబట్టి వసంత పంచమిని సరస్వతి పంచమి అని అంటారు. ఈ పర్వదినాన విద్యాభ్యాసం ప్రారంభిస్తే ఉన్నత విద్యావంతులు అవుతారని చెప్పారు.కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## టార్గెట్ టీ20 వరల్డ్ కప్.. ఏడాదిన్నర తర్వాత స్టార్ పేసర్ రీఎంట్రీ.. ఆసీస్‌తో సిరీస్‌కు కివీస్ జట్టు ఇదే..

ఈ ఏడాది జూన్‌లో అమెరికా,వెస్టిండీస్ వేదికగా జరగాల్సి ఉన్న టీ20 వరల్డ్ కప్ లక్ష్యంగా ఆయా దేశాలు జట్లను సిద్ధం చేసుకుంటున్నాయి. గత రెండు టీ20 వరల్డ్ కప్ ఎడిషన్లలో సెమీఫైనల్ చేరిన న్యూజిలాండ్.. ఈసారి ఎలాగైనా ట్రోఫీని దక్కించుకునేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగానే కివీస్.. సుమారు ఏడాదిన్నర తర్వాత స్టార్ పేసర్ ట్రెంట్ బౌల్ట్‌ను స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరగాల్సి ఉన్న టీ20 సిరీస్‌కు ఎంపిక చేసింది.ట్రెంట్ బౌల్ట్.. 2022 నవంబర్‌లో ఆస్ట్రేలియా వేదికగా ముగిసిన టీ20 వరల్డ్ కప్‌లో పాకిస్తాన్‌తో మ్యాచ్‌లో చివరిసారిగా అంతర్జాతీయ మ్యాచ్‌లో ఆడాడు. ఆ తర్వాత లీగ్స్‌కే పరిమితమయ్యాడు. 2022లోనే న్యూజిలాండ్ కాంట్రాక్టును వదులుకున్న బౌల్ట్‌ను ఆ జట్టు మేనేజ్‌మెంట్.. వన్డే వరల్డ్ కప్ కోసం ఎంపికచేసింది. వన్డే ప్రపంచకప్‌లో భాగంగా సెమీఫైనల్స్‌లో ఆస్ట్రేలియాతో ఆడిన మ్యాచ్ తర్వాత బౌల్ట్‌కు ఇదే తొలి అంతర్జాతీయ మ్యాచ్.ఫిబ్రవరి 21 నుంచి వెల్లింగ్టన్ వేదికగా ఆస్ట్రేలియాతో జరగాల్సి ఉన్న టీ20 సిరీస్ మొదలుకావాల్సి ఉంది. అయితే తొలి మ్యాచ్‌కు బౌల్ట్ అందుబాటులో ఉండేది అనుమానమే. బౌల్ట్ ప్రస్తుతం ఇంటర్నేషనల్ లీగ్ టీ20లో ముంబై ఎమిరేట్స్ తరపున ఆడుతున్నాడు. ఒకవేళ ముంబై గనక ఈ లీగ్‌లో ఫైనల్‌కు క్వాలిఫై అయితే అతడు ఫిబ్రవరి 17 దాకా ఇక్కడే ఉండాల్సి ఉంటుంది. వెల్లింగ్టన్ మ్యాచ్‌కు దూరమయ్యే బౌల్ట్.. తర్వాతి రెండు మ్యాచ్‌లకు మాత్రం అందుబాటులో ఉంటాడు. ఆస్ట్రేలియాతో సిరీస్‌కు గాను న్యూజిలాండ్ జట్టులో డారిల్ మిచెల్ గాయంతో దూరమవగా కేన్ విలియమ్సన్ మరోసారి తండ్రి కాబోతున్న నేపథ్యంలో అతడు సిరీస్‌కు దూరమవుతున్నాడు. మిచెల్ స్థానంలో జోష్ క్లార్క్‌సన్ జట్టులోకి వచ్చాడు.



# అశ్విన్, స్టోక్స్‌తో పాటు వీళ్లకూ రాజ్‌కోట్ టెస్టు కీలకమే..!

భారత్-ఇంగ్లండ్ మధ్య రాజ్‌కోట్ వేదికగా రేపట్నుంచి (ఫిబ్రవరి 15-19) మూడో టెస్టు మొదలుకావాల్సి ఉంది. ఇదివరకే ఇరు జట్లు తలా ఓ మ్యాచ్ గెలిచిన నేపథ్యంలో రాజ్‌కోట్‌లో గెలిచిన జట్టుకు కీలక ఆధిక్యం దక్కనుంది. రెండు జట్లకు కీలకమైన ఈ మ్యాచ్.. వ్యక్తిగతంగా పలువురు ఆటగాళ్లకూ మధుర జ్ఞాపకాలను పంచనుంది. టెస్టులలో ఐదు వందల వికెట్ల ఘనతను సాధించడానికి అశ్విన్.. 700 వికెట్లకు అండర్సన్‌లు అత్యంత చేరువగా వచ్చారు. ఈ ఇద్దరే గాక ఇంగ్లండ్ సారథి బెన్ స్టోక్స్‌కు ఇది వందో టెస్టు మ్యాచ్ కానుంది.అశ్విన్ ఒక్క వికెట్ తీస్తే ఐదు వందల వికెట్లు తీసిన ఘనత సాధిస్తాడు. ఈ జాబితాలో భారత్ నుంచి అనిల్ కుంబ్లే (619 వికెట్లు) తర్వాతి స్థానంలో అశ్విన్ నిలుస్తాడు. ప్రస్తుతం అశ్విన్ ఖాతాలో 499 వికెట్లున్నాయి. ఇక ఇంగ్లండ్ దిగ్గజం జేమ్స్ అండర్సన్.. మరో ఐదు వికెట్లు తీయగలిగితే అతడు టెస్టులలో 700 వికెట్ల క్లబ్‌లో చేరతాడు. అదీగాక అండర్సన్‌కు ఇది 185వ టెస్టు కానుంది. అండర్సన్.. ఇప్పటివరకు 184 టెస్టులలో 695 వికెట్లు తీశాడు. బజ్‌బాల్ ఆటతో టెస్టులను కొత్త పుంతలు తొక్కిస్తున్న ఇంగ్లండ్ సారథి బెన్ స్టోక్స్‌కు ఇది వందో టెస్టు. ఈ ముగ్గురూ రాజ్‌కోట్ టెస్టును మెమొరెబుల్‌గా మలుచుకోవాలని భావిస్తున్నారు.



### ఆ ఇద్దరు ఎంట్రీ..!

శ్రేయస్ అయ్యర్‌కు ఉద్వాసన, కెఎల్ రాహుల్ ఇంకా గాయం నుంచి కోలుకోలేకపోవడం, విరాట్ కోహ్లీ గైర్హాజరీ నేపథ్యంలో భారత జట్టు రాజ్‌కోట్ టెస్టులో ఇద్దరు కొత్త కుర్రాళ్లతో బరిలోకి దిగబోతోంది. వికెట్ కీపర్‌గా కెఎస్ భరత్ తొలి రెండు టెస్టులలో విఫలమైన నేపథ్యంలో యువ వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్‌కు తుది జట్టులో చోటు దక్కే అవకాశముంది. అంతేగాక చాలాకాలంగా భారత జట్టులో అవకాశం కోసం చూస్తున్న ముంబై బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్‌కు కూడా ఈ మ్యాచ్‌లో తుది జట్టులో చోటు దక్కే అవకాశాలున్నాయి. ఏ క్రికెటర్‌కు అయినా అరంగేట్ర మ్యాచ్ ఎంతో ప్రత్యేకం. మరి ఇన్ని ప్రత్యేకతలున్నా రాజ్‌కోట్ టెస్టు ఎంత రసవత్తరంగా సాగుతుందో చూడాలి.

## మీ భార్యను ప్రేమిస్తున్నానని అభిమాని కామెంట్.. ప్యాట్ కమ్మిన్స్ ఇచ్చిన రిప్లై అదిరింది



ఆస్ట్రేలియా క్రికెటర్ ప్యాట్ కమ్మిన్స్.. తన సోషల్ మీడియా అకౌంట్‌లో ఓ అభిమానికి ఇచ్చిన రిప్లై అందర్నీ నవ్విస్తున్నది. వాలెంటైన్స్ డే సందర్భంగా కమ్మిన్స్ తన భార్య బెక్కి గురించి ఓ పోస్టు చేశారు. సముద్రం వద్ద సర్ఫింగ్ చేస్తున్న ఫోటోను పోస్టు చేసిన అతను భార్య బెక్కికి వాలెంటైన్స్ డే విషెస్ చెప్పాడు. ఆ ఫోటోకు ఓ కామెంట్ కూడా జోడించాడు. సూపర్ మామ్, భార్య, నా వాలెంటైన్, సర్ఫర్ అంటూ ఆ పోస్టులో ప్యాట్ కమ్మిన్స్ తెలిపాడు. ఆమెకు హ్యాపీ వాలెంటైన్స్ డే చెబుతున్నట్లు వెల్లడించారు.అయితే ఆ పోస్టు చేసిన కొద్ది సేపటికే ఆన్‌లైన్‌లో వైరల్ అయ్యింది. అతని అభిమానులు కామెంట్లతో హోరెత్తించారు. అయితే ఓ ఫ్యాన్ చేసిన కామెంట్ .. క్రికెటర్‌లో ఉన్న చమత్కారాన్ని బయటపెట్టింది. అతను సమయస్ఫూర్తితో ఇచ్చిన రిప్లై అందర్నీ ఆకట్టుకుంటున్నది. నేను భారతీయుడిని అని, నీ భార్యను ప్రేమిస్తున్నానని ఓ వ్యక్తి ఆ ఫోటోకు కామెంట్ చేశారు. ప్యాట్ కమ్మిన్స్ ఆ వ్యక్తికి రిప్లై ఇస్తూ.. ఈ విషయాన్ని తన భార్యకు చేరవేయనున్నట్లు చెప్పారు. ప్యాట్ కమ్మిన్స్ తన సమాధానంతో అభిమానికి ఇచ్చిన జలక్‌కు అందరూ ఎంజాయ్ చేస్తున్నారు.

## మూడో టెస్టుకు తుది జట్టును ప్రకటించిన ఇంగ్లండ్.. ఇద్దరు పేసర్లతో బరిలోకి స్టోక్స్ సేన..

భారత పర్యటనలో ఉన్న ఇంగ్లండ్ స్వల్ప విరామం తర్వాత భారత్‌తో మూడో టెస్టుకు సిద్ధమైంది. రేపటి (ఫిబ్రవరి 15) నుంచి రాజ్‌కోట్ (సౌరాష్ట్ర) వేదికగా జరుగనున్న మూడో టెస్టుకు బరిలోకి దిగబోయే తుది జట్టును ప్రకటించింది. ఇంగ్లండ్ సారథి బెన్ స్టోక్స్‌కు వందో టెస్టుగా బరిలోకి దిగబోతున్న ఈ టెస్టులో ఇంగ్లండ్.. ఇద్దరు పేసర్లు, ఇద్దరు స్పిన్నర్లతో బరిలోకి దిగుతోంది. వైజాగ్ టెస్టులో అరంగేట్రం చేసిన యువ స్పిన్నర్ షోయభ్ బషీర్.. మూడో టెస్టులో బెంచ్‌కే పరిమితమయ్యాడు. అతడి స్థానంలో ఇంగ్లండ్.. పేసర్ మార్క్‌వుడ్‌ను తుదిజట్టులోకి తీసుకుంది.ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా హైదరాబాద్ టెస్టును ఇంగ్లండ్ నెగ్గగా వైజాగ్ టెస్టులో భారత్ జయకేతనం ఎగురవేసింది. రాజ్‌కోట్ వేదికగా జరుగబోయే మూడో టెస్టు ఇరు జట్లకూ కీలకం కానున్నది. ఇంగ్లండ్.. గత రెండు టెస్టుల మాదిరిగా ముగ్గురు స్పిన్నర్లు, ఒక పేసర్‌తో కాకుండా 2o2 ఫార్ములాతో బరిలోకి దిగబోతుండటం గమనార్హం. రాజ్‌కోట్ పిచ్ కూడా బ్యాటింగ్ ఫ్రెండ్లీ అని వార్తలు వినిపిస్తున్న నేపథ్యంలో ఇంగ్లండ్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. టెస్టులో తొలి మూడు రోజులు బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్ ఆఖరి రెండు రోజుల్లో మాత్రం స్పిన్‌కు అనుకూలించే అవకాశాలు మెండుగా ఉంటాయి. వైజాగ్ టెస్టులో కూడా తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ స్పిన్నర్లు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. వైజాగ్ టెస్టులో అరంగేట్రం చేసిన బషీర్.. రెండు ఇన్నింగ్స్‌లలో నాలుగు వికెట్లు తీశాడు.



## చైనాను చిత్తుచేసిన భారత్.. ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ క్వార్టర్స్‌కు అర్హత

మలేషియా వేదికగా జరుగుతున్న బ్యాడ్మింటన్ ఆసియా టీమ్ ఛాంపియన్‌షిప్‌లో భారత మహిళల జట్టు క్వార్టర్స్ పోరుకు అర్హత సాధించింది. అత్యంత కఠిన ప్రత్యర్థి అయిన చైనాను ఓడించిన భారత మహిళల జట్టు క్వార్టర్స్ ఫైనల్స్‌కు చేరుకుంది. భారత్ 3-2 తేడాతో చైనా గండాన్ని దాటింది. గాయం కారణంగా సుమారు నాలుగు నెలల తర్వాత రాకెట్ పట్టిన తెలుగమ్మాయి పీవీ సింధు.. స్ట్రాంగ్ కమ్‌బ్యాక్ ఇచ్చింది. సింధుతో పాటు అన్మోల్ ఖర్బ్ అద్భుత పోరాటంతో భారత్ క్వార్టర్స్‌కు అర్హత సాధించింది.మూడు సింగిల్స్ మ్యాచ్‌లు, రెండు డబుల్స్ మ్యాచ్‌లు ఉన్న ఈ పోరులో భాగంగా మొదటి సింగిల్స్ మ్యాచ్‌లో సింధు.. 21-17, 21-15 తేడాతో హాన్ యూ ను ఓడించి భారత్‌కు 1-0 ఆధిక్యాన్ని తెచ్చిపెట్టింది. అయితే ఉమెన్స్ డబుల్స్‌లో చైనా ద్వయం లు షెంగ్ షు - తాన్ నింగ్.. 21-19, 21-16 తేడాతో భారత జోడీ తనీషా క్రాస్టో, అశ్విని పొన్నప్పలను ఓడించి స్కోరును 1-1 తో సమం చేసింది.రెండో సింగిల్స్ పోరులో వాంగ్ జి యి.. 21-13, 21-15 తేడాతో అష్మిత చలియాను ఓడించడంతో చైనా 2-1 ఆధిక్యాన్ని దక్కించుకుంది. మరో డబుల్స్ మ్యాచ్‌లో భారత జోడీ త్రీసా జోలీ - గాయత్రి గోపీచంద్.. 10-21, 21-18, 21-17 చైనా జంట లియిజింగ్ - లుజు మిన్ లపై విజయం సాధించి స్కోరును 2-2తో సమం చేశారు.



## ముగింపు దశకు ఐఎల్ టీ20.. ప్లేఆఫ్ చేరిన జట్లు ఇవే..



సుమారు నెల రోజులుగా యూఏఈ వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ లీగ్ టీ20 ముగింపు దశకు చేరుకుంది. నిన్న (ఫిబ్రవరి 13) దుబాయ్ క్యాపిటల్స్, అబుదాబి నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌తో లీగ్ దశ ముగిసింది. ఈ టోర్నీలో ఇంకా మూడు మ్యాచ్‌లు మాత్రమే మిగిలున్నాయి. పాయింట్ల పట్టికలో తొలి మూడు స్థానాల్లో ఉన్న ముంబై ఎమిరేట్స్, గల్ఫ్ జెయింట్స్, దుబాయ్ క్యాపిటల్స్‌లు ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాయి.

## నెట్స్‌లో వరుసగా రెండుసార్లు ఔటైన రోహిత్ శర్మ

**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ.. ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో ఇప్పటి వరకు పెద్దగా రాణించలేదు. తొలి టెస్టులో అతను ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 24, సెకండ్ ఇన్నింగ్స్‌లో 39 రన్స్ స్కోర్ చేశాడు. ఇక వైజాగ్‌లో జరిగిన రెండో టెస్టులోనూ అతను స్వల్ప స్కోర్లకే నిష్క్రమించాడు. ఆ టెస్టులో అతను తొలి ఇన్నింగ్స్‌లో 14, రెండవ ఇన్నింగ్స్‌లో 13 రన్స్ మాత్రమే చేశాడు.రేపటి నుంచి ఇంగ్లండ్‌తో రాజ్‌కోట్‌లో మూడవ టెస్టు మ్యాచ్ జరగనున్నది. అయితే ప్రస్తుతం రోహిత్ బ్యాటింగ్‌లో కొంత తడబడుతున్నట్లు తెలుస్తోంది. రాజ్‌కోట్‌లో ప్రాక్టీస సమయంలో ఓ అనామక బౌలర్ చేతిలో రోహిత్ రెండు సార్లు ఔటైనట్లు తెలుస్తోంది. ఓ స్థానిక బౌలర్ వేసిన బౌలింగ్‌లో రోహిత్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఇక ఆ తర్వాత బంతికే అతను స్లిప్స్‌కు క్యాచ్ ఇచ్చాడు.ప్రాక్టీసు సెషన్‌లో ఇబ్బందిపడ్డ రోహిత్.. రేపు ప్రారంభం అయ్యే మూడవ టెస్టులో ఎలా ఆడుతాడన్నదే ఆసక్తిగా మారింది. నెట్ బౌలర్‌ను ఎదుర్కొవడంలో ఇబ్బందిపడ్డ అతను రేపటి మ్యాచ్‌లో ఇన్నింగ్స్‌ను ఎలా ఆరంభిస్తాడో అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.విరాట్, రాహుల్, శ్రేయాస్‌లు ఈ మ్యాచ్‌కు దూరంగా ఉన్న కారణంగా.. సర్ఫరాజ్, పటిదార్‌లకు ఛాన్సు వచ్చే అవకాశాలు ఉన్నాయి. వికెట్ కీపర్‌గా కేఎస్ భరత్ స్థానంలో ధ్రువ్ జురెల్‌ను తీసుకునే అవకాశం ఉంది.




## మనసుని హత్తుకునే పాట..



టాలీవుడ్‌లోని దాదాపు అందరు స్టార్ హీరోలతో పనిచేసిన పాపులర్ చైల్ ఆర్టిస్ట్, యంగ్ హీరో దీపక్ సరోజ్ 'సిద్ధార్థ రాయ్' తో హీరోగా అరంగేట్రం చేస్తున్నారు. హరీష్ శంకర్, వంశీ పైడిపల్లి వంటి పెద్ద దర్శకుల వద్ద పనిచేసిన వి యశస్వీ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా మేకర్స్ ఈ చిత్రం నుంచి 'సిద్ధాంతం' పాటని విడుదల చేశారు. సినిమాలో చాలా కీలకమైన ఈ పాటని రధన్ పవర్ ఫుల్ ఎమోషనల్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. బాలాజీ రాసిన సాహిత్యం కథలోని లోతుని తెలియజేస్తుంది. సింగర్ శరత్ సంతోష్ మనసుని హత్తుకునేలా పాటని ఆలపించాడు. శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్, విహాన్ అండ్ విహిన్ క్రియేషన్స్ పతాకాలపై జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయినలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 23న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

## ప్రముఖ మలయాళీ దర్శకుడి మృతి



ప్రముఖ మలయాళీ దర్శకుడు ప్రకాశ్ కోలేరి కన్నుమూశారు. కేరళలోని వాయనాడ్‌లో ఆయన తన ఇంట్లో చనిపోయి ఉండగా ఇంటి చుట్టుపక్కలవారు గమనించి, పోలీసులకు సమాచారం అందించారు. ప్రకాశ్ వయసు 65 సంవత్సరాలు.'మిజియితలిల్ కన్నీరుమాయి' సినిమా ద్వారా అరంగేట్రం చేసిన ప్రకాశ్, తన మొదటి సినిమాతోనే హిట్ కొట్టారు. మురళి, ఆశా జయరామ్ నటించిన ఈ మూవీ 1993లో సంచలన హిట్ సాధించింది. తర్వాత రమేశ్ అరవింద్, సుధాచంద్రన్, ఎంజీ సోమన్, మత్తు, రాజన్ పి దేవ్, టిజి రవిలతో తీసిన 'అవన్ అనంతపద్మనాభన్' మూవీ విమర్శకుల ప్రశంసలు అందుకుంది. 1999లో 'వరుణ్ వారతిక్కిల్ల' మూవీని తెరకెక్కించారు. పద్నాలుగేళ్ల తర్వాత 2013లో 'పట్టుపుస్తకం' అనే మూవీని తీశారు. అదే ప్రకాశ్ చివరి సినిమా.

## వాలంటైన్స్ డే స్పెషల్.. రామం రాఘవం ఎమోషనల్ గ్లింప్స్ రిలీజ్




ఇన్నిరోజులు కమెడియన్‌గా అలరించిన ధన్‌రాజ్ ఇప్పుడు దర్శకుడిగా మారాడు. కోలీవుడ్ దర్శకుడు, నటుడు సముద్రఖని ప్రధాన పాత్రలో రామం రాఘవం టైటిల్‌తో ఓ ద్విభాషా చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. తండ్రీకొడుకుల సెంటిమెంట్ నేపథ్యంలో వస్తున్న ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా వాలంటైన్స్ డే సందర్భంగా రామం రాఘవం చిత్ర గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. టాలీవుడ్ హీరో ఉస్తాద్ రామ్ పోతినేని తన ట్విట్టర్(ఎక్స్) ఖాతా ద్వారా ఈ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ చిత్రం ఘన విజయం సాధించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ప్రముఖ దర్శకుడు హరీశ్ శంకర్ మీడియా గ్లింప్స్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ధనరాజ్ నటుడిగా బిజీగా ఉన్నప్పటికీ.. ఒక మంచి కథను ప్రేక్షకులకు చెప్పాలనే ఉద్దేశంతో రామం రాఘవం సినిమాను తీశారని అన్నారు. ఈ గ్లింప్స్ చాలా ఆసక్తికరంగా ఉందని, ఎమోషనల్ జర్నీ తో రాబోతున్న ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలని ఆకాంక్షించారు. ప్రేమికుల రోజున తండ్రీకొడుకుల మధ్య ఉన్న బాండింగ్‌ను కండ్లకు కట్టినట్లు చిత్రీకరించిన గ్లిమ్స్ విడుదల చేయడం కొత్తగా ఉందని అభిప్రాయపడ్డారు.తండ్రీకొడుకుల సెంటిమెంట్‌తో వస్తున్న ఈ సినిమాలో తండ్రిగా సముద్రఖని, కొడుకుగా ధన్‌రాజ్ నటిస్తున్నారు. మోక్ష, హరీశ్ ఉత్తమన్, సత్య, పృథ్వీ, శ్రీనివాసరెడ్డి, చిత్రం శ్రీను, ప్రమోదిని, రాకెట్ రాఘవ, రచ్చ రవి, ఇంటూరి వాసు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. రామం రాఘవం సినిమాను స్లేట్ పెన్సిల్ స్టోరీస్ బ్యానర్‌పై ప్రభాకర్ ఆరిపాక సమర్పణలో పృథ్వీ పొలవరపు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి విమానం చిత్ర దర్శకుడు శివ ప్రసాద్ యానాల కథ సమకూర్చగా అరుణ్ చిలువేరు సంగీతం అందిస్తున్నాడు. మార్తాండ్ కె వెంకటేశ్ ఎడిటర్. దుర్గా ప్రసాద్ ఈ సినిమాకు కెమెరామెన్. ఇందులోని పాటలను రామజోగయ్య శాస్త్రి రాస్తున్నారు. హైదరాబాద్, అమలాపురం, రాజమండ్రి, రాజోలు, చెన్నై పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకుంటున్న 'రామం రాఘవం' తమిళ, తెలుగు భాషల్లో ఒకేసారి విడుదల కానుంది.

## బండ్ల గణేశ్‌కు షాక్.. ఏడాది జైలు శిక్ష విధించిన ఒంగోలు కోర్టు



ప్రముఖ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్‌కు జైలు శిక్ష పడింది. చెక్ బౌన్స్ కేసులో ఆయనకు ఏడాది జైలు శిక్ష విధిస్తూ ఒంగోలు కోర్టు తీర్పునిచ్చింది. ఏడాది జైలు శిక్షతో పాటు రూ.95 లక్షల జరిమానాను కూడా విధించింది. అలాగే కోర్టు ఖర్చులు కూడా అతనే భరించాలని ఆదేశించింది.ఒంగోలు సమీపంలోని మద్దిరాలపాడుకు చెందిన జానకీరామయ్య దగ్గర బండ్ల గణేశ్ 2019లో రూ.95 లక్షల అప్పు తీసుకున్నారు. ఆ తర్వాత జానకీరామయ్య మరణించడంతో అతని తండ్రి జెట్టి వెంకటేశ్వర్లుకు, బండ్ల గణేశ్‌కు మధ్య ఆర్థిక వివాదాలు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే జానకీరామయ్య తండ్రికి బండ్ల గణేశ్ రూ.95 లక్షల చెక్కు అందించారు. కానీ ఆ చెక్ బౌన్స్ కావడంతో జెట్టి వెంకటేశ్వర్లు ఒంగోలు కోర్టును ఆశ్రయించారు. దీనిపై కొంతకాలంగా విచారణ జరగ్గా.. తాజాగా ఏడాది జైలు శిక్ష విధిస్తూ మున్సిఫ్ మెజిస్ట్రేట్ పి.భానుసాయి మంగళవారం తీర్పు వెల్లడించారు. దీంతో పాటు 30 రోజుల్లో 95 లక్షల రూపాయాలను చెల్లించాలని ఆదేశించారు. అలాగే కోర్టు ఖర్చులకు గానూ అదనంగా రూ.10 వేలు కూడా చెల్లించాలని తీర్పులో పేర్కొన్నారు.

## అనుపమ హాట్ షోకు థియేటర్స్ తగలబడేలా ఉన్నాయిగా..!




ది మోస్ట్ అవైటెడ్ టిల్లు స్క్వేర్ ట్రైలర్ విడుదలైంది. ఈ సినిమా ఎలా ఉంటుంది.. సిద్దూ జొన్నలగడ్డ మళ్లీ హిట్ అందుకుంటాడా లేదా.. ఇలాంటి వాటి కంటే కూడా అనుపమ పరమేశ్వరన్ కోసమే ఈ సినిమా చూడాలని చాలామంది వెయిట్ చేస్తున్నారు. దానికి కారణం కూడా లేకపోలేదు. అమ్మడు ఈ సినిమా కోసం ఫుల్‌గా గ్లామర్ షో చేసింది. ఇన్నేళ్లు అందం ఉంది.. అభినయం ఉంది.. అద్భుతమైన టాలెంట్ కూడా ఉంది.. కానీ ఈమెకు అవకాశాలు మాత్రం రావట్లేదు. ఆమె కంటే తర్వాత వచ్చి ఏ మాత్రం టాలెంట్ లేకుండా కేవలం అందాల ఆరబోతతో స్టార్ హీరోయిన్లు అయిన వాళ్లు చాలామంది ఉన్నారు.కెరీర్ మొదట్లో వరుస విజయాలతో దూసుకుపోయిన అనుపమ.. ఆ తర్వాత అదే జోరు కంటిన్యూ చేయడంలో దారుణంగా విఫలమైంది. పైగా రంగస్థలం లాంటి కొన్ని సినిమాలు చేజేతులా వదిలేసుకోవడంతో ఈ అమ్మడు కెరీర్ అప్పుడే గాడి తప్పింది. అప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు డజన్ సినిమాలు చేసింది కానీ.. ఒక్కటంటే ఒక్క హిట్ కూడా రాలేదు. మధ్యలో కొన్ని సినిమాలు అయితే ఎప్పుడు వచ్చి వెళ్లిపోయాయో కూడా తెలియదు. ఒకప్పుడు స్టార్ హీరోయిన్ రేసులో ఉన్న అనుపమ పరమేశ్వరన్.. ఇప్పుడు కనీసం మీడియం రేంజ్ హీరోయిన్ కూడా కాదు. గ్లామర్ షో చేస్తున్నా.. ఈమెకు చెప్పుకోదగ్గ అవకాశాలు అయితే రావడం లేదు. దాంతో మరింత గ్లామర్ డోస్ పెంచాలని ఫిక్స్ అయిపోయింది అనుపమ.దానికి డీజే టిల్లు సీక్వెల్ నిదర్శనంగా నిలవనుంది. సిద్దూ జొన్నలగడ్డ హీరోగా వస్తున్న ఈ సినిమాను మల్లిక్ రామ్ తెరకెక్కిస్తున్నాడు. ఈ చిత్ర షూటింగ్ ఇప్పటికే చివరి దశకు వచ్చేసింది. మార్చి 29న సినిమా విడుదల కానుంది. తాజాగా విడుదలైన ట్రైలర్‌లో లాంగ్ లిప్ లాక్ ఇచ్చింది అనుపమ. ఈ ఒక్క సీన్ తో ఓపెనింగ్స్ బ్రహ్మాండంగా వస్తాయని అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆ సీన్‌లో కనిపిస్తున్న తీరును బట్టి అనుపమ సినిమాలో ఏ రేంజ్‌లో రెచ్చిపోయిందో అర్థం చేసుకోవచ్చు. కచ్చితంగా ఈ సినిమా తర్వాత అనుపమ మళ్లీ టాలీవుడ్‌లో బిజీ అవుతుందని నమ్ముతున్నారు ఆమె అభిమానులు.మరోవైపు ఈ కేరళ కుట్టి కూడా అవకాశాల కోసం హాట్ షోతో పాటు ఇంటిమేట్ సీన్స్ చేయడానికి కూడా రెడీ అన్నట్టు సిగ్నల్స్ ఇచ్చేస్తుంది. రెండు సంవత్సరాల కింద దిల్ రాజు వారసుడు ఆశిష్ రెడ్డి హీరోగా నటించిన రౌడీ బాయ్స్ సినిమాలోనే లిప్ లాక్ సీన్స్ తో పాటు హాట్ హాట్ సన్నివేశాలు కూడా చేసింది అనుపమ. ఇప్పుడు టిల్లు గాడి కోసం మరింత రెచ్చిపోయింది. మరి ఈ తెగింపు అనుపమ కెరీర్‌కు ఎంత వరకు ఉపయోగపడుతుందో చూడాలి.

## 'నీకెవరు చెప్పార్రా?'... నెటిజన్ పై రష్మిక మందాన ఆగ్రహం



హీరోయిన్ రష్మిక మందాన టాలీవుడ్ లోనూ, బాలీవుడ్ లోనూ మంచి అవకాశాలు అందిపుచ్చుకుని, దూసుకుపోతోంది. సోషల్ మీడియాలోనూ ఈ ముద్దుగుమ్మ చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఆ మధ్య తనపై డీప్ ఫేక్ వీడియో వస్తే, ఎంత రచ్చ చేసిందో చూశారుగా? తాజాగా ఓ నెటిజన్ తనపై కామెంట్ చేసినందుకు గట్టిగా బుద్ధి చెప్పింది. 'ఇలాంటి నిరాధారమైన వార్తలు ఎలా రాస్తారు?' అంటూ దులిపేసింది.అసలు విషయం ఏంటంటే 2022లో రష్మిక 'ఆడాళ్లూ..మీకు జోహార్లు' అనే మూవీకి సైన్ చేసిందనీ, అయితే కథ నచ్చి కాదనీ, హీరో శర్వానంద్, డైరెక్టర్ కిశోర్ తిరుమల ఉన్నారని తెలిసే నటించేందుకు ఒప్పుకుందనీ ఓ నెటిజన్ ట్వీట్ చేశాడు. దీనిపై మండిపడిన రష్మిక 'ఎవరు చెప్పార్రా? కథ నచ్చితేనే సినిమాలు ఒప్పుకుంటాను. చక్కటి నటీనటులతో, సిబ్బందితో పనిచేస్తే అదొక గౌరవం. మీకు ఇలాంటి నిరాధారమైన విషయాలన్నీ ఎలా దొరుకుతాయో?' అంటూ చీవాట్లు పెట్టింది.

## సాయిపల్లవికి నాగచైతన్య వాలెంటైన్స్ డ్ విషెస్...

తండేల్ సినిమాలో అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి నటిస్తున్నారు. వాలెంటైన్స్ డే సందర్భంగా సినిమా యూనిట్ ఓ స్పెషల్ వీడియోను విడుదల చేసింది. సాయి పల్లవి, చైతన్య ఇద్దరు వాలెంటైన్స్ డే విషెస్ చెప్పుకున్నారు. బాలీవుడ్ మూ షూటింగ్‌లో సాయి పల్లవి జపాన్‌లో బిజీగా ఉంది, హైదరాబాద్‌లో ఉన్న చైతు ఆమెతో కలిసి వీడియో తీసి సర్‌ప్రైజ్ ఇచ్చారు. సోషల్ మీడియాలో రీల్‌ను విడుదల చేయడంతో వైరల్‌గా మారింది. తండేల్ చిత్రంలో ఫస్ట్ గ్లింప్స్‌లో ఉన్న డైలాగ్‌తో రీల్ ఉండడంతో అభిమానుల సంతోషానికి అవధులు లేకుండాపోయాయి.




రిపోర్టర్లు కావలెను

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
59 TV తెలుగు

తెలుగు లో రాయగల సమర్థత ,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక
మీకు సరైన వేదిక

అన్నీ జిల్లాలు , మండలాలు, నియోజకవర్గాల పరిధిలో
పని చేసేందుకు అవకాశం కలిపిస్తోంది.

వివరాల కొరకు సంప్రదించల్సిన ఫోన్ నెంబర్ లు
email: telanganaveenaofficial@gmail.com
Website: https://telanganaveena.com/
91 90525 22626
91 98485 99616



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written